Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 197 విశాఖపట్నం, 18 మే 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

## రంజాన్ నెలలో బాంబింగ్ ఆపాలని ఇజ్రాయెల్‌కు చెప్పాను : మోదీ



పవిత్ర రంజాన్ మాసంలో గాజాపై వైమానిక దాడులను నిలిపివేయాలని తన ప్రతినిధి ద్వారా ఇజ్రాయెల్‌కు సందేశం పంపానని ప్రధాని మోదీ తెలిపారు. ఆయన ఓ హిందీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. "రంజాన్ మాసంలో నా ప్రత్యేక ప్రతినిధిని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వద్దకు పంపించాను. ఆ పవిత్రమాసంలో బాంబింగ్ చేయవద్దన్న నా సందేశాన్ని ఆయనకు చేరవేశాడు. వారు కూడా దానిని పాటించడానికే యత్నించారు. కానీ, చివరి రెండు మూడు రోజుల్లో ఘర్షణ జరిగింది. ముస్లింల అంశాలపై తనను ఇబ్బంది పెట్టినా.. ఇటువంటి విషయాలను వెంటనే బహిర్గతం చేయను" అని వెల్లడించారు.

తనలానే పలు దేశాలు కూడా బాంబింగ్ ఆపించే దిశగా ఇజ్రాయెల్‌తో మాట్లాడేందుకు ప్రయత్నాలు చేశాయని వెల్లడించారు. వాళ్లకు ఫలితాలేమైనా వచ్చి ఉండొచ్చని.. తాను మాత్రం ప్రయత్నించినట్లు చెప్పారు. ఇక పాలస్తీనా, ఇజ్రాయెల్ పర్యటనల విషయంలో కూడా తాను మార్పు తెచ్చినట్లు పేర్కొన్నారు. "గతంలో ఇజ్రాయెల్ పర్యటనకు వెళితే.. పాలస్తీనాకు కూడా వెళ్లడం తప్పనిసరి. సెక్యూలరిజం చూపించుకుని.. తిరిగి వచ్చేవారు. కానీ అలా చేయడానికి నేను నిరాకరించాను. ఒక సారి నేను జోర్డాన్ గగనతలం పై నుంచి పాలస్తీనాకు వెళుతున్న విషయం తెలుసుకుని ఆ దేశ రాజు నాతో మాట్లాడారు. మోదీజీ అలా వెళ్లకూడదు.. మీరు నా అతిథి. నా హెలికాప్టర్ వాడుకోవచ్చు అని చెప్పారు" అని ప్రధాని తెలిపారు. నాడు పాలస్తీనా

(మిగతా 2లో)

## అగ్నిమాపక భద్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి : నిరంజన్ రెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అగ్నిమాపక భద్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని విశాఖపట్నం ప్రాంతీయ అగ్నిమాపక అధికారి డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల సమాచారం ఎల్లప్పుడూ 20 నుండి 30 నిమిషాల తర్వాత డిపార్ట్మెంట్‌కు చేరుకుంటుందని, వాటిని రెండు నిమిషాల్లో తెలియజేయవచ్చని, అలా అందించడం వలన భారీ అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.

హెూటల్ దస్పల్లాలో జరిగిన ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం చాప్టర్ కొత్త నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి ప్రసంగించారు.

ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు వి.శ్రీనివాస్ కొత్త చాప్టర్ ప్రెసిడెంట్ ఇంజనీర్

(మిగతా 2లో)

## స్వాతీమాలీవాల్‌పై దాడి.. కేజ్రీవాల్ మౌనం : నిర్మలా సీతారామన్




దిల్లీ: ఆప్ ఎంపీ స్వాతీమాలీవాల్‌పై దాడి ఘటన నేపథ్యంలో.. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మౌనం వహించడం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ అన్నారు. మహిళా కమిషన్‌కు చైర్‌పర్సన్‌గా పనిచేసిన ఆమెకు ఈ పరిస్థితి ఎదురుకావడం సిగ్గుచేటన్నారు.

"తన నివాసంలోనే పార్టీ ఎంపీపై దాడి జరిగితే.. కేజ్రీవాల్ ఒక్క మాట మాట్లాడకపోవడం షాక్‌కు గురిచేస్తోంది. తగిన చర్యలు తీసుకోలేదు. దీనిపై ఆయన క్షమాపణలు చెప్పాలి. యూపీ పర్యటనలో ఆయన వెంట నిందితుడు ఉన్నాడని నాకు తెలిసింది. ఆమెకు ఎదురైన పరిస్థితి సిగ్గుచేటు. ఫిర్యాదు చేయడానికి రోజుల సమయం పట్టిందంటే.. ఆమెపై ఒత్తిడి ఉందని అనిపిస్తోంది " అని సీతారామన్ తీవ్ర విమర్శలు


(మిగతా 2లో)

## యూరప్ టూర్‌లో సీఎం జగన్



ఏపీ సీఎం వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. నిన్న మొన్నటి వరకూ ఎన్నికల హడావుడితో బిజీబిజీగా గడిపారు ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. ఇక కౌంటింగ్‌కి చాలా సమయం ఉండడంతో.. కుటుంబంతో సరదాగా గడిపేందుకు ఫారిన్ టూర్‌కి వెళ్తున్నారు. శుక్రవారం సతీమణి వైఎస్ భారతీతో కలిసి తాడేపల్లి నివాసం నుంచి మొదట లండన్ వెళ్లారు. అక్కడి నుంచి కుమార్తెలతో కలిసి లండన్‌తో పాటు ఫ్రాన్స్, స్విట్జర్లాండ్‌కు వెళ్లే అవకాశం ఉంది సీఎం జగన్. దీంతో సీఎం జగన్ ఫ్యామిలీ మొత్తం జూన్ 1వ తేదీ

(మిగతా 2లో)




## జూన్ 9న వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం : బొత్స



ఏపీలో ఎన్నికల ఘట్టం ముగిసింది. మొత్తం 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు ఈ నెల 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. ప్రస్తుతం అందరి దృష్టి ఓట్ల లెక్కింపు జరిగే జూన్ 4వ తేదీపై నిలిచింది. ఈ ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారనేది ఉత్కంఠతను రేకెత్తిస్తోంది.

ఈ ఎన్నికల్లో తామే అధికారంలోకి వస్తామంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. 151కి పైగా అసెంబ్లీ, 22 లోక్‌సభ నియోజకవర్గాల్లో జెండా ఎగురవేస్తామంటూ ఐప్యాక్ టీమ్ సమావేశంలో స్వయంగా వెల్లడించారు కూడా. అటు మంత్రులు, వైఎస్ఆర్సీపీ నాయకుల్లో ఇదే ధీమా వ్యక్తమౌతోంది.

ఈ క్రమంలో వైఎస్ జగన్.. ముఖ్యమంత్రిగా రెండోసారి ప్రమాణ స్వీకార తేదీని సైతం ఖరారు చేశారు మంత్రి బొత్స సత్యనారాయణ. సాగరనగరం విశాఖపట్నంలో జూన్ 9వ తేదీన జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని వెల్లడించారు. ఫలితాలు వెల్లడైన వెంటనే దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు.

విజయవాడలో గల తన క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో జరుగుతున్న సంస్కరణలు కొనసాగిస్తామని అన్నారు. వాటిని చూసి ప్రజలు తమకు ఓటు వేశారని వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని నెరవేర్చామని, రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాతా వాటిని నిలుపుకొంటామని చెప్పారు.

తమపై ప్రజల్లో విశ్వసనీయత ఉందని, అందుకే ఉవ్వెత్తున పోలింగ్ బూత్‌లకు బారులు తీరారని, తమకు అనుకూలంగా ఓటు వేశారని అన్నారు. వృద్ధులు, మహిళలు, దివ్యంగులు, ప్రజలు అందరూ జగన్‌ని ఆశీర్వదించారని, తమ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టారని బొత్స సత్యనారాయణ చెప్పారు.

జూన్ 4వ తేదీన కౌంటింగ్ సందర్భంగా భారీ మోజారిటీతో తాము అధికారంలోకి వస్తామని ఆయన అన్నారు. జూన్ 9వ తేదీన రెండోసారి ముఖ్యమంత్రిగా

(మిగతా 2లో)

## బీజేపీకి 272 సీట్లు రాకపోతే ఎలా..? ప్లాన్ బీ ఏంటి..?




లోక్‌సభ ఎన్నికల్లో ఐదో దశ పోలింగ్ మే 20న జరగనుంది. నాలుగు దశల ఓటింగ్ తర్వాత, భారతీయ జనతా పార్టీకి ఇప్పటికే మెజారిటీ వచ్చిందని, ఇప్పుడు అది 400 దాటుతుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతిపక్షం అతని వాదనలపై అపహాస్యం చేస్తోంది, కానీ అమిత్ షా ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. భారీ మెజారిటీతో ప్రధానిగా నరేంద్ర మోదీ మరోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్నారని చెప్పారు. అయితే జూన్ 4న బీజేపీకి కనీస మెజార్టీ 272 సీట్లు రాకపోతే ఎలా..? ప్లాన్ బీ ఎమైనా ఉందా..? అన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చారు అమిత్ షా.

తాజాగా ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రతి ప్రశ్నకు అమిత్ షా సమాధానమిచ్చారు. బీజేపీకి పూర్తి స్థాయి మెజారిటీ రాకపోతే, షా ప్లాన్ బీ ఏదైనా సిద్ధంగా ఉన్నారా? దీనిపై హెూంమంత్రి మాట్లాడుతూ.. ప్లాన్ ఏ విజయవంతమయ్యే అవకాశం 60 శాతం కంటే తక్కువగా ఉన్నప్పుడు ప్లాన్ బీ అవసరమని చెప్పారు. 60 కోట్ల మంది భారతీయులు అండగా ఉన్నారని, ప్రధాని మోదీ మరోసారి భారీ మెజారిటీతో తిరిగి వస్తారన్న నమ్మకంతో ఉన్నామన్నారు. ప్రధాని మోదీ దేశానికి తదుపరి ప్రధాని కాబోతున్నారని, 2029 ఎన్నికలలో కూడా ఆయనే బీజేపీకి ప్రధాని అభ్యర్థి అని అమిత్ షా స్పష్టం చేశారు.

అయితే, ఈ సమయంలో భారత కూటమి ఎన్నికలలో రిజర్వేషన్ల అంశాన్ని సమస్యగా మార్చింది. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు కూడా రద్దు చేస్తామనే తప్పుడు కథనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చూసింది. బీజేపీ అధికారంలో ఉన్నంత వరకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను ఎవరూ ముట్టుకోలేరని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు నరేంద్ర మోదీ కంటే ఎవరూ పెద్దవారు కాదని స్పష్టం చేశారు. గత 10 ఏళ్లుగా బీజేపీకి పూర్తి స్థాయి మెజార్టీ ఉన్నా, రాజ్యాంగాన్ని మార్చాలని తాము ఎన్నడూ ఆలోచన చేయలేదన్నారు. రాజ్యాంగాన్ని మార్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని అమిత్ షా

(మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 26-05-2024, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 3.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమోనీ
9393949345, 8074541283
Compli

(మొదటి పేజీ తరువాయిలు)

## రంజాన్ నెలలో బాంబింగ్ ఆపాలని ఇజ్రాయెల్‌కు చెప్పాను : మోదీ

పర్యటనకు జోర్డాన్ రాజు హెలికాప్టర్‌లో వెళ్లగా.. ఇజ్రాయెల్ విమానాలు దానికి రక్షణ కల్పించాయని గుర్తు చేసుకున్నారు.

ఈ ఇంటర్వ్యూలో మోదీ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఎన్డీయే కూటమి 400 సీట్లు సాధిస్తుందంటూ భాజపా నేతలు ధీమా వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. దీన్ని మోదీ ప్రస్తావిస్తూ.. 400 సీట్లు గెలుస్తామని ప్రజలే మాలో విశ్వాసం నింపారన్నారు. వాళ్ల దృక్పథం తనకు తెలుసన్నారు. ఇక హిందూ-ముస్లిం రాజకీయాలంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రధాని తిప్పికొట్టారు. వారి బుజ్జగింపు రాజకీయాలను బయటపెడుతున్నందుకే తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## అగ్నిమాపక భద్రతపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి : నిరంజన్ రెడ్డి

ఆర్. రామకృష్ణారావు, కార్య వర్గ సభ్యులతో పాటు సెక్రటరీ కె.కుమార్ రాజు లతో పదవీ ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రాంతీయ అగ్నిమాపక అధికారి డి.నిరంజన్ రెడ్డి గౌరవ అతిథి డా.హెచ్.ఎన్.దాస్ అసోసియేట్ డైరెక్టర్ ఎన్.ఎస్.టి.ఎల్, ఎఫ్.ఎస్.ఎ.ఐ రీజనల్ డైరెక్టర్ ఎస్.ప్రసాద్ రాజు, వ్యవస్థాపక అధ్యక్షుడు లీలాప్రసాద్ పాల్గొన్నారు.

శ్రావణ్ షిప్పింగ్ పరిశ్రమలో అత్యుత్తమ ఫైర్ సేఫ్టీ ప్రాక్టీస్లు అమలు చేస్తున్నందుకు గాను శ్రావణ్ షిప్పింగ్ అధినేత డాక్టర్ జి.సాంబశివరావు కు అవార్డు అందజేశారు. ఫైర్ మరియు సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు ఫైర్ సేఫ్టీ గురించి సభ్యులకు అవగాహన కల్పించడంలోను మరియు వారు చేస్తున్న కార్యకలాపాలను ప్రశంసించారు .ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు వి శ్రీనివాస్ ప్రసంగిస్తూ విశాఖపట్నం చాప్టర్ ఫైర్ మరియు సేఫ్టీ పై రానున్న రోజుల్లో మరిన్ని అవగాహన శిబిరాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. సురక్షిత భారత దేశాన్ని నిర్మించడానికి ఎఫ్.ఎస్.ఏ.ఐ చేస్తున్న కృషి కి అందరూ చేయి కలపాలని వివిధ సమూహాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ,పరిశ్రమలు మరియు బహుళ అంతస్తుల నివాస మరియు వాణిజ్య భవనాలలో ఫైర్ మరియు సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళల భద్రతపై చాప్టర్ సమానంగా దృష్టి సారించాలని, మహిళా భద్రతా కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. ధక్షిణ భారత ప్రాంతీయ డైరెక్టర్ ఎస్.రంగరాజు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విశాఖపట్నంలో ఎక్కువ ప్రభుత్వరంగ కర్మాగారాలు ఉన్నందున స్థానిక పరిశ్రమలను భాగస్వామ్యం చేయడంపై ఎఫ్.ఎస్.ఎ. ఐ మరింత దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే ప్రైవేట్ పరిశ్రమలు మరియు అపార్ట్మెంట్ నివాసితులను భాగస్వామ్యం చేసి అగ్నిమాపక భద్రత మరియు భద్రతా అవగాహన కార్యక్రమాలను రూపొందించడానికి మరిన్ని ప్రయత్నాలు చేయాలని కోరారు.

ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే, చాప్టర్ నూతన అధ్యక్షుడు ఆర్.రామకృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు మరియు అగ్నిమాపక భద్రత మరియు భద్రతా చర్యలను రూపొందించడంలో మరియు అమలు చేయడంలో ప్రైవేట్ అసోసియేషన్లతో ఎఫ్ఎస్ఏఐ భాగస్వామి పై ద్రుష్టి సారిస్తామని అన్నారు. ఫార్మా, హాస్పిటాలిటీ మరియు బహుళ అంతస్తుల నివాసితులు మరియు బహుళ అంతస్తుల వాణిజ్య సంస్థలు

మరియు పరిశ్రమలు సభ్యులు గా చేర్చుకోవడం ద్వారా సభ్యత్వాన్ని పెంచుకోంవేందుకు క్రుషి చేస్తామని చాప్టర్ అధ్యక్షడు ఆర్ రామకృష్ణ రావు అన్నారు.రాబోయే సంవత్సరాల్లో అగ్నిమాపక భద్రత మరియు భద్రతపై సెమినార్లను నిర్వహించడంపై తన ప్రణాళికలను పంచుకున్నారు.

ఎఫ్ఎస్ఏఐ విశాఖపట్నం చాప్టర్, ద్వారా గత నాలుగు సంవత్సరాలుగా చేసిన కార్యక్రమాల గురించి మాజీ అధ్యక్షుడు ఎస్ పి బి రంగాచార్యులు వివరించారు. సి ఐ ఎస్ ఎఫ్ కమాండర్ నవీన్ కుమార్. ఈ సమావేశానికి మాజీ అధ్యక్షుడు బి మధు , లలితా మెటల్ కు సు చెందిన శ్రీ బాలాజీ , శ కమల్ బైద్ చైర్మన్ ఎసియన్ టెక్నాలజీ మరియు స్థానిక పరిశ్రమలకు చెందిన ఇతర భద్రతా అధికారులు హాజరయ్యారు.

## స్వాతీమాలీవాల్‌పై దాడి.. కేజ్రీవాల్ మౌనం : నిర్మలా సీతారామన్

గుప్పించారు. మాలీవాల్‌పై కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడికి పాల్పడిన ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దిల్లీ పోలీసు బృందం ఆమె ఇంటికి వెళ్లి వాంగ్మూలాన్ని నమోదు చేసుకుంది. తనకు ఎదురైన భయానక పరిస్థితి గురించి ఆమె వెల్లడించిన విషయాలు సంచలనం సృష్టిస్తున్నాయి. అతడు తనపై విచక్షణారహితంగా భౌతిక దాడికి పాల్పడ్డాడని, సున్నితమైన శరీర భాగాలపై పలుమార్లు కొట్టాడని ఆమె వెల్లడించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆప్ ఎంపీకి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె ముఖంపై అంతర్గత గాయాలైనట్లు ఈ పరీక్షలో తేలిందని వైద్య వర్గాలు వెల్లడించాయి.

## యూరప్ టూర్‌లో సీఎం జగన్

వరకూ యూరప్ దేశాల్లో పర్యటించనున్నారు. ఎన్నికల కౌంటింగ్‌కి మూడు రోజుల ముందు సీఎం జగన్ ఏపీకి తిరిగి వస్తారు. ఇప్పటికే సీఎం జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి ఇవ్వడంతో ఫారిన్ టూర్‌కి వెళ్తున్నారు. గత ఎన్నికల తర్వాత కూడా పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకి వెళ్లారు.

## జూన్ 9న వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం : బొత్స

విశాఖలో జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. ప్రజలందరూ కూడా వైఎస్ జగన్ రావాలని కోరుకున్నారని, తమ ప్రేమాభిమానాలను ఓటు రూపంలో తెలియజేశారని బొత్స వ్యాఖ్యానించారు.

తెలుగుదేశం ఓడిపోతోందని, ఆ విషయం ఆ పార్టీ నాయకులకు కూడా తెలుసునని బొత్స అన్నారు. అందుకే సహనం కోల్పోయి దాడులకు తెగబడుతున్నారని, మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోన్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ సాగిస్తోన్న అల్లర్లకు ప్రతీకార దాడులపై తమ నాయకుడు కూడా స్పందిస్తే వేరేలా ఉండేదని బొత్స చెప్పారు.

చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం మంచి సంప్రదాయం కాదని, సంయమనం పాటించాలని జగన్ కోరారని చెప్పారు. రేపు ప్రభుత్వాన్ని నడపాల్సింది, శాంతిభద్రతలను కాపాడాల్సింది తామేనని, అందుకే బాధ్యతగా వ్యవహరిస్తున్నామని వివరణ ఇచ్చారు. నాలుగైదు రోజులు సంయమనం పాటిస్తే అన్నీ సర్దుకుపోతాయని చెప్పారు.

తానే గెలుస్తానంటూ చంద్రబాబు నాయుడు చేస్తోన్న వ్యాఖ్యల్లో అర్థం లేదని బొత్స విమర్శించారు. ఏ ప్రాతిపదికన ఆయన ఇలాంటి ప్రకటన చేస్తోన్నారని ప్రశ్నించారు. చంద్రబాబుకు గానీ, టీడీపీకి గానీ ప్రజలు ఎందుకు ఓటేస్తారని అన్నారు. జగన్‌ను తిట్టి ఓటేయమన్నాడే తప్ప చంద్రబాబు చేసిందేముందని బొత్స ప్రశ్నించారు.

జూన్ 4వ తేదీ వరకూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు గోల చేస్తూనే ఉంటారని, వాటిని భరించక తప్పదని పేర్కొన్నారు బొత్స. పోలింగ్ ముగిసిన మరుసటి రోజు నుంచీ టీడీపీ అనుకూల పత్రికలు ల్యాండ్ టైట్లింగ్ గురించి గురించి ఒక్క రాత కూడా రాయవని తాను గతంలో చెప్పానని, ఇప్పుడు అదే జరుగుతోందని బొత్స చెప్పారు.

## బీజేపీకి 272 సీట్లు రాకపోతే ఎలా..? ప్లాన్ బి ఏంటి..?

స్పష్టం చేశారు.

భారత దేశాన్ని ఎప్పటికీ విభజించలేమని అమిత్ షా ఇంటర్వ్యూలో ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక ప్రముఖ నాయకుడు ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని విభజించడం గురించి మాట్లాడాడని, దీనిని కాంగ్రెస్ పార్టీ ఖండించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎజెండా ఏమిటో దేశ ప్రజలు ఆలోచించాలి ఐదు రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలను కలుపుకుని ఈ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద ప్రత్యర్థిగా మారబోతోందని అమిత్ షా తెలిపారు. మొత్తం ఐఎన్‌డిఐ కూటమి పార్టీల ఆలోచన ఒకే విధంగా పోలి ఉంటుంది. అన్ని పార్టీలు కుటుంబ ఆధారితమైనవి, ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని అన్ని పార్టీలు చెబుతున్నాయి. కూటమిలోని అన్ని పార్టీలు ట్రిపుల్ తలాక్ కోరుకుంటున్నాయి. అన్ని పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయని అమిత్ షా ధ్వజమెత్తారు.

అదే సమయంలో ఒడిశా రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంతకుముందు బీజేపీతో పొత్తు గురించి చర్చలు జరిగిన రాష్ట్రంలో, ఇప్పుడు ప్రధాని మోదీ సీఎం నవీన్ పట్నాయక్‌పై విరుచుకుపడ్డారు. ఈ యూ టర్న్ గురించి అమిత్ షా మాట్లాడుతూ.. ఇటీవలి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏ నాయకుడైనా ఎలాంటి ప్రకటన చేస్తారని అన్నారు. ప్రస్తుత పరిస్థితిని చూసిన తర్వాతే ప్రధాని ఈ ప్రకటన చేశారు. అక్కడ ప్రభుత్వం మారుతుందని కూడా నమ్ముతున్నానన్నారు.

అలాగే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు అమిత్ షా. కేజ్రీవాల్ ఎక్కడికి వెళ్లినా, దేశ ప్రజలకు ఢిల్లీ లిక్కర్ స్కామ్ గుర్తుకువస్తుందని విమర్శించారు. మద్యం కుంభకోణంతోపాటు మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ బెయిల్‌పై బయట వచ్చారని, ఎన్నికల గెలుపు ఓటముల ఆధారంగా కోర్టు నిర్ణయాలు ఉండవని అమిత్ షా స్పష్టం చేశారు.

పంచాంగం

శనివారం 18-05-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంతరుతువు
వైశాఖమాసం

| | |
|---|---|
| తిథి | : బ. దశమి ఉ. 10.52 |
| నక్షత్రం | : ఉత్తర రా. 12.13 |
| వర్జ్యం | : ఉ. 05.41 ల 07.21 |

## ఈవీఎంల స్ట్రాంగ్ రూములను రెండో రోజు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రోజువారీ తనిఖీలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున శుక్రవారం రెండో రోజు తనిఖీ చేశారు. అక్కడ భద్రతాపరమైన చర్యలను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విధుల నిమిత్తం కేటాయించి అన్ని విభాగాల అధికారులు, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణపై ఆరా తీశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల తలుపులకు వేసిన సీళ్లను నిశితంగా పరిశీలించారు. అధికారులు, పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. వివిధ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములను పరిశీలించిన అనంతరం జిల్లా ఎన్నికల అధికారి ఆయా లాగ్ బుక్స్ సంతకాలు చేశారు.

ఆయన వెంట వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.

మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్‌ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

# ఫిష్ ఆయిల్ తీసుకుంటే గుండె ఆరోగ్యంతో పాటు ఈ లాభాలు కూడా



మన శరీరానికి మంచి కొవ్వులు అనేవి చాలా మంచివి. కండరాలకి అవసరం. వాటిలో ఒకటే చేప నూనె. ఇవి చేపల్ని తినడం, చేప నూనె సప్లిమెంట్స్‌ని తీసుకోవడం వల్ల అందుతుంది. ఫిష్ ఆయిల్ అనేది అనేక చేపల నుంచి తీసిన ఆయిల్.

**ఒమేగా 3..**

చేపనూనెలో ఎక్కువగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్, వీటిని తీసుకుంటే చాలా ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు. ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తీసుకుంటే మీ గుండె ఆరోగ్యం, బ్రెయిన్ హెల్త్‌తో పాటు చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. ఇవి హార్ట్ హెల్త్, బ్రెయిన్ హెల్త్, ఇతర హెల్త్ బెనిఫిట్స్‌కి కూడా హెల్ప్ అవుతాయి. ఇది బెస్ట్ యాంటీ ఆక్సిడెంట్. కాబట్టి, ఇది మీ శరీరాన్ని వ్యాధులు, ఇన్ఫెక్షన్స్ నుండి రక్షించడంలో సాయపడుతుంది.

**రోజూ తీసుకోవడం..**

ఓ వయసు వచ్చాక చేప నూనె తీసుకోవడం చాలా మంచిది. ఫిష్ ఆయిల్ క్యాప్సూల్ రూపంలో కూడా దొరుకుతుంది.

**శ్వాస సమస్యలు..**

మేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తీసుకుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఐకోసపెంటెనోయిక్ ఆమ్లం, డోకోసాహెక్సేనోయిక్ ఆమ్లం చాలా లాభాలున్నాయి.

**గుండెజబ్బులు..**

చేపనూనెలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ఐకోసాపెంటోనోయిక్ ఆమ్లం, డోకోసాహెక్సేనోయిక్ ఆమ్లం. ఇది ట్రైగ్లిజరైడ్స్ స్థాయిని తగ్గించడంలో మెడిసిన్‌లా పనిచేస్తుంది. ఇది గుండె జబ్బులా ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

**బ్రెయిన్, కిడ్నీల హెల్త్‌కి..**

ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తీసుకుంటే మీ మానసిక ఆరోగ్యానికి కూడా మంచిది. ఇది డిప్రెషన్, ఆందోళనని తగ్గిస్తుంది. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు కిడ్నీల ఆరోగ్యాన్ని కూడా మెరుగ్గా చేస్తుంది.

# కడుపులో మంటకు ఉపశమనం కలిగించే ఆహారం



కొంతమందికి కడుపులో మంట వివిధ కారణాల వల్ల వస్తుంటుంది. కొందరి ఆహారాల వల్ల కొందరికి వేడి వల్ల, కొందరికి ఇతర కారణాల వల్ల. శరీరంలోని వేడి అనేక వ్యాధులను కలిగిస్తుంది మరియు శరీరంలో డీహైడ్రేషన్‌ను కలిగిస్తుంది. ఇది మిమ్మల్ని బాగా అలసిపోయేలా చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో శరీరాన్ని చల్లగా, ఆరోగ్యంగా ఉంచే ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. ఈ సమయంలో, మనం వేయించిన ఆహారాన్ని తినకూడదు. ఎందుకంటే శరీరం వేడిగా ఉన్నప్పుడు వేయించిన ఆహారాన్ని తినడం వల్ల కడుపు సమస్యలు పెరుగుతాయి.

ఈ రోజు మీ పొట్టతో పాటు మీ శరీరంలోని వేడి తగ్గించి మరియు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడం చాలా ముఖ్యం. అందుకోసం చల్లటి ఆహారాలు ఎక్కువగా తీసుకోవాలి. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది మరియు బాడీ హీట్ నుండి కడుపు మంట నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

**పెరుగు లేదా మజ్జిగ :** పెరుగు ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే ఆహారం. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో మరియు కడుపులో ఉబ్బరాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. క్యాల్షియం పుష్కలంగా ఉన్న పెరుగు మీ ఎముకలు మరియు దంతాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. పెరుగు ప్రోటీన్ యొక్క అద్భుతమైన మూలం కాబట్టి, వేసవి నెలల్లో ఆరోగ్యకరమైన బరువును కొనసాగించాలనుకునే వారికి ఇది గొప్ప చిరుతిండి.

**పుచ్చకాయ :** పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టపడే పండు పుచ్చకాయ. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, ఈ పండు శరీరాన్ని చాలా కాలం పాటు హైడ్రేట్ గా మరియు చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయలోని లైకోపిన్ చర్మాన్ని ఎండ దెబ్బతినకుండా కాపాడుతుంది. ఇది తిన్న వెంటనే మీకు ఆకలి అనిపించదు. మీ పొట్టను చల్లగా ఉంచడంలో పుచ్చకాయ చాలా సహాయపడుతుంది.

**దోసకాయ :** దోసకాయ ఒక ప్రసిద్ధ కూరగాయ. ఇది నీరు మరియు పోషకాలతో నిండి ఉంది. ఇది మీ కడుపుని చల్లబరచడానికి ఒక గొప్ప ఆహారం అవుతుంది. ఈ వెజిటేబుల్‌లో కేలరీలు తక్కువగా ఉన్నందున, వేసవి నెలల్లో ఆరోగ్యకరమైన బరువును మెయింటైన్ చేయాలనుకునే వారికి ఇది గొప్ప చిరుతిండి. కీరదోసకాయలో పీచు ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది మరియు మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది మీ శరీరంలో నీటి శాతాన్ని పెంచుతుంది. దోసకాయ తినడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది మరియు వేసవి వేడి నుండి మీ పొట్టను చల్లగా ఉంచుతుంది.


**పనసపండు :** జాక్‌ఫ్రూట్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు. పండని జాక్‌ఫ్రూట్‌ను వేడి చేసే గుణాలు కలిగి ఉన్నట్లు కాకుండా, పండిన జాక్‌ఫ్రూట్ శరీరంపై శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఈ పండులో మీ శరీరాన్ని తిరిగి నింపడంలో సహాయపడే అనేక ఖనిజాలు మరియు విటమిన్లు ఉన్నాయి. అలాగే, జాక్‌ఫ్రూట్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది మీ శరీరం యొక్క రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.

**సత్తు పానీయం:** సత్తు పానం ఒక సాంప్రదాయ భారతీయ పానీయం. ఇది శతాబ్దాలుగా, ముఖ్యంగా వేసవిలో విరివిగా వినియోగించబడుతోంది. ఇది చాలా నీటిని కలిగి ఉన్నందున, ఈ పానీయం హైడ్రేషన్ యొక్క అద్భుతమైన మూలం. పోషక పానీయం తాగడం వల్ల కోల్పోయిన ద్రవాలను తిరిగి నింపడంలో సహాయపడుతుంది మరియు వేడి వేసవి నెలల్లో నిర్జలీకరణాన్ని నిరోధించవచ్చు. పోషకాలు ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, ఇనుము మరియు మెగ్నీషియంతో సహా పోషకాల యొక్క గొప్ప మూలం. అలాగే ఈ డ్రింక్ తీసుకోవడం వల్ల మీ రోజువారీ పోషకాహార అవసరాలను తీర్చడంలో మరియు శరీరానికి అవసరమైన శక్తిని అందించడంలో సహాయపడుతుంది. అలాగే, కూలింగ్ ఫుడ్ మరియు న్యూట్రీషియన్ డ్రింక్ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ పానీయం శరీరాన్ని చల్లబరుస్తుంది మరియు వేడి నుండి ఉపశమనం అందిస్తుంది.

గుండెల్లో మంట లేదా కడుపు చికాకు మీ సాధారణ రోజును ప్రభావితం చేసే అసౌకర్య పరిస్థితి. అయితే, పైన పేర్కొన్న ఆహారాలను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీ పొట్టను చల్లబరుస్తుంది మరియు కడుపు వేడికి సంబంధించిన అసౌకర్య లక్షణాల నుండి ఉపశమనం పొందవచ్చు.

ఈ చల్లని వంటలను తినండి మరియు వేడిని సులభంగా తట్టుకోండి.

# మీ డైట్‌లో ఈ 9 పదార్థాలుంటే వృద్ధాప్యంలో సైతం మీ ఎముకలు ఉక్కులా ఉంటాయి



సాధారణంగా వయసు పెరిగే కొద్దీ శరీరం ఫిట్‌నెస్ కోల్పోతుంటుంది. ఎముకలు పటుత్వం కోల్పోతాయి. ఏ పనీ చేయలేక నిస్సహాయులై ఉంటారు. ఈ పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే యౌవనం నుంచే తగిన శ్రద్ధ ఉండాలి. ముఖ్యంగా హెల్తీ ఫుడ్ అనేది ముఖ్యం. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

వయస్సు పెరిగే కొద్దీ ఎముకల్లో పటుత్వం కోల్పోవడంతో నొప్పులు బాధిస్తుంటారు. కొద్దిపాటి పనికే తీవ్రమైన ఆలసట, నీరసం ఆవహిస్తుంటుంది. అయితే ఆధునిక జీవనశైలి కారణంగా యౌవనంలో కూడా ఈ పరిస్థితి కన్పిస్తోంది. ఇప్పుడే ఇలా ఉంటే భవిష్యత్‌లో చాలా ప్రమాదకరం కావచ్చు. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా వృద్ధాప్యంలో కూడా ఫిట్ అండ్ హెల్తీగా ఉండాలంటే డైట్‌లో తప్పనిసరిగా కొన్ని మార్పులు చేయాల్సి ఉంటుంది. డైట్‌లో మీరు చేసే మార్పుల ప్రభావం ఖచ్చితంగా కొన్ని రోజుల్లోనే కన్పిస్తుంది.

శరీరంలో మీ ఎముకల పటుత్వం అనేది మీరు తీసుకునే ఆహారాన్ని బట్టి ఉంటుంది. రోజూ తీసుకునే డైట్, తగినంత నిద్ర, వ్యాయామం, జీవనశైలి అన్నీ మీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తాయి. మానసికంగా బాగుంటే ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుంది. సరైన డైట్, జీవనశైలి కారణంగా ఎముకలు స్ట్రాంగ్ అవుతాయి. ఎముకలు ఆరోగ్యంగా, స్ట్రాంగ్‌గా ఉండేందుకు డైట్‌లో కొన్ని రకాల పదార్థాలు తప్పకుండా ఉండాలి.

బాదం, ఆకు కూరలు, ఫ్యాటీ ఫిష్, పెరుగు, ఆలివ్ ఆయిల్, అరటి, నారింజ, నువ్వులు, సోయా బీన్స్ డైట్‌లో తప్పకుండా ఉండేట్టు చూసుకోవాలి. తృణధాన్యాల్లో కాల్షియం పెద్దగా ఉండదు. అదే సమయంలో జంతు మాంసం చికెన్, మటన్‌లో కూడా కాల్షియం ఆశించినంత ఉండదు. అందుకే వెజ్, నాన్ వెజ్ రెండూ తింటే సమంగా ఉంటుంది. ప్యాకెట్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలి. వీటివల్ల అనారోగ్యం తప్ప మరే ఇతర ప్రయోజనం ఉండదు.

అదే సమయంలో కొన్ని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. మద్యం ఎక్కువగా తాగితే ఓస్టియోపోరోసిస్ ముప్పు పెరుగుతుంది. టీ, కాఫీలు తగ్గించకపోతే కెఫీన్ కాల్షియంను దూరం చేస్తుంది. ధూమపానానికి దూరంగా ఉంటే ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. తీసకునే డైట్‌లో విటమిన్ డి3 ఉండేట్టు చూసుకోవాలి.

# శరీరంలో చెత్తను సమూలంగా క్లీన్ చేసే అద్భుతమైన జ్యూస్ ఇదే



మనిషి శరీరాన్ని ఎప్పటికప్పుడు డీటాక్స్ చేస్తుండాలి. శరీరంలోని వ్యర్థ లేదా విష పదార్థాలను బయటకు తొలగించే ప్రక్రియనే డీటాక్సిఫికేషన్ అంటారు. శరీరంలో విష పదార్థాలు పేరుకుపోవడం వల్ల వివిధ రకాల అనారోగ్య సమస్యలు దరిచేరతాయి.

ఆధునిక జీవన విధానంలో ఎన్నో రకాల వ్యాధులు ఎదురౌతుంటాయి. రోజూ తినే చెడు ఆహార పదార్థాలు, జీవన శైలి కారణంగా శరీరంలో భారీగా చెత్త చెదారం, వ్యర్థ పదార్థాలు పేరుకుపోతుంటాయి. ఇది ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. చాలారకాల వ్యాధులు ఉత్పన్నమౌతుంటాయి. ఈ విష పదార్థాలను ఎప్పటికప్పుడు డీటాక్స్ చేస్తుండాలి. శరీరాన్ని డీటాక్స్ చేయాలంటే ఒకే ఒక్క జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆ జ్యూస్ బత్తాయి జ్యూస్. బత్తాయిలో వివిధ రకాల పోషకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. విటమిన్ సి, విటమిన్ ఎ, ఫాస్పరస్, పొటాషియం, కార్బో హైడ్రేట్స్ చాలా పెద్ద సంఖ్యలో ఉంటాయి.

ఇందులో ఉండే పోషక పదార్థాలు శరీరాన్ని అద్భుతంగా డీటాక్స్ చేస్తాయి. బత్తాయి రసం ఒంటికి చలవ చేయడమే కాకుండా శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, యాంటీ ఫంగల్ గుణాలు ఉండటం వల్ల ఇమ్యూనిటీ సైతం గణనీయంగా పెరుగుతుంది. బత్తాయిలో ఫ్లెవనాయిడ్స్ ఉండటం వల్ల జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అజీర్తి, ప్రేవుల్లో వ్యర్థాల సమస్య తొలగిపోతుంది. బత్తాయి రసం రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కేన్సర్ వంటి వ్యాధుల్ని కూడా దూరం చేయవచ్చు. ఇందులో విటమిన్ సి పుష్కలంహగా ఉండటం వల్ల అల్సర్ వంటి వ్యాధులు తలెత్తవు.

బత్తాయి రసం రోజూ తాగడం వల్ల శరీరం డీటాక్స్ అవడమే కాకుండా రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇందులో పెద్దమొత్తంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు, విటమిన్ సి కారణంగా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తవు.

# వీటిని కలిపి తింటే అనారోగ్యం!



కొన్ని పండ్లను కలిపి తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందువల్ల, కొన్ని పండ్లను ఇతర వాటితో తినకూడదు.

క్యారెట్, నారింజలను కలిపి తినడం మంచిది కాదు, ఈ రెండింటిని కలిపి తింటే గుండెల్లో మంట, మూత్రపిండాలు దెబ్బతింటాయని చెపుతారు. బొప్పాయి, నిమ్మకాయ రెండూ కలిపి తింటే రక్తహీనత- హిమోగ్లోబిన్ అసమతుల్యతకు కారణమవుతాయి. ఇవి పిల్లలకు అత్యంత ప్రమాదకరమైనది.

పాలు, నారింజ రెండింటినీ తీసుకోవడం వల్ల జీర్ణక్రియకు చాలా కష్టంగా ఉంటుంది, ఇది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అరటికాయ, జామకాయ కలిపి తినడం వల్ల అసిడోసిస్, వికారం, గ్యాస్ ఏర్పడటం, నిరంతర తలనొప్పి వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

పండ్లు, కూరగాయలను ఎప్పుడూ కలపకూడదు. పండ్లలో ఎక్కువ చక్కెర ఉంటుంది కనుక జీర్ణం కావడం కష్టం. పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే సమ్మేళనం పాలతో కలిపి తింటే కడుపులో గ్యాస్, వికారం, ఇన్ఫెక్షన్లు, తలనొప్పి వంటి అనేక సమస్యలను కలిగిస్తుంది. అరటి, పుడ్డింగ్ కలయిక జీర్ణం చేయడం కష్టం. శరీరంలో టాక్సిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, ఇది పిల్లలకు ప్రమాదకరం.

# పడుకునేటప్పుడు మొబైల్ ను దిండు కింద పెట్టుకుని నిద్రపోతున్నారా?



ఈ రోజుల్లో స్మార్ట్ ఫోన్ ఉపయోగం బాగా పెరిగిపోయింది. ఎంతలా అంటే అది లేకపోతే పిల్లలు కనీసం నిద్ర కూడా పోవడం లేదు. రోజులు, నెలల పిల్లల నుంచి 60 ఏళ్లు దాటిన వృద్ధుల వరకూ స్మార్ట్ ఫోన్‌కు అలవాటు పడిపోయారు. ఉదయం లేవగానే ఫోన్ రాత్రి పడుకునేటపుడు కూడా దానిని తలకింద పెట్టుకుని పడుకుంటారు. ఈ తప్పు చాలా మంది చేస్తున్నారు. నిద్రించేటపుడు ఫోన్‌ను తల కింద పెట్టుకోవడం అంత మంచి అలవాటు కాదని చెబుతున్నారు. పరికరంతో నిద్రపోవడం హానికరమైన అలవాటు అని, ఇది నిద్ర లేమి ఇతర వ్యాధులకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. 2020లో చేసిన అధ్యయనం ప్రకారం నిద్రించే ముందు ఫోన్ వాడకాన్ని 4 వారాలపాటు తగ్గించడం వల్ల నిద్ర నాణ్యత, వ్యవధి, పని చేసే సామర్థ్యం మెరుగుపడతాయని తేలింది. ఫోన్ ను దిండు కింద పెట్టుకుని నిద్రపోతే మరి ఎలాంటి సమస్యలు దారి తీస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం.

ఫోన్‌ను ఇలా ఛార్జ్ చేయవద్దు: మనిషి ఫోన్ కు పూర్తిగా దూరంగా ఉండటం అసాధ్యం. అందుకే ఆపిల్ సంస్థ తన ఆన్‌లైన్ యూజర్ గైడ్‌ను అప్‌డేట్ చేసింది, బెడ్‌లో ఉన్నప్పుడు ఫోన్‌ను ఛార్జ్ చేయవద్దని ఐఫోన్ వినియోగదారులను కోరింది. మొబైల్ వేడెక్కడం, ఫైర్ అవ్వడంపై అలర్ట్ చేసింది.

వెంటిలేషన్ ఉన్న వాతావరణంలో ఉంచాలి: ఐఫోన్‌లను బాగా వెంటిలేషన్ చేసే వాతావరణంలో ప్రత్యేకంగా ఛార్జ్ చేయాలని, టేబుల్ వంటి ఫ్లాట్ ఉపరితలంపై మొబైల్స్‌ను ఛార్జ్ చేయాలని గైడ్ లైన్స్‌లో సూచించింది. ముఖ్యంగా దుప్పట్లు, దిండ్లు లేదా మీ శరీరం వంటి మృదువైన ఉపరితలాలపై ఛార్జింగ్ చేయడాన్ని నిషేధంగా పేర్కొంది.

నిద్ర పట్టదు: రీల్స్‌ను ఎక్కువగా చూస్తూ ఉండటం వల్ల దాని కాంతి కళ్లపై పడి నిద్ర పట్టదు. నిద్రించడానికి సమయం ఆసన్నమైందని మీ మెదడు, శరీరాన్ని సూచిస్తుంది. అలాంటి పరిస్థితిలో, నిద్రపోతున్నప్పుడు ఫోన్ మీకు దూరంగా ఉంటే వెంటనే నిద్రపోవచ్చు.

కంటి సమస్యలు వస్తాయి: పడుకునే ముందు ఫోన్‌ను తదేకంగా చూసే అలవాటును మానుకోవాలి. లేదంటే ముున్ముందు విపరీతమైన తలనొప్పి, కంటి సంబంధిత సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

# సొంత వైద్యం చేసుకుంటే అంతే సంగతులు : సీరియస్ వార్నింగ్ ఇస్తున్న వైద్యులు



ఎవరో చెప్పిన సోషల్ మీడియా డైట్ ఫాలో అవుతున్నారా? హెల్దీ లైఫ్ కాస్త హెల్త్ ఇష్యూకు దారి తీస్తుందని అంటున్నారు డాక్టర్లు. కోవిడ్ తరువాత అందరిలోనూ హెల్త్‌పై కేర్ పెరిగినప్పటికీ చిన్న చిన్న వాటికి ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపుల్లో షీట్ల కొద్ది ట్యాబ్లెట్స్ తీసుకోవడంతో లైఫ్ రిస్క్‌లో పడుతుందని అంటున్నారు. వాటికి తోడు సోషల్ మీడియాలో ఎవరు పడితే వారు చెప్పే డైట్‌ను ఫాలో అయ్యే వారి సంఖ్య పెరిగిందని, దీంతో దీర్ఘకాలిక సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్య పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు నిపుణులు. ఇంతకీ సొంత వైద్యంపై డాక్టర్‌లు ఏం అంటున్నారు?

కొన్నేళ్ల క్రితం నాటు వైద్యం వాడే వారు. కానీ అప్పటి రోజులు అసలే కావు, అప్పుడు తీసుకున్న అహార అలవాట్లు వేరు ప్రస్తుతం మార్కెట్‌లో మనం తింటున్న ఫుడ్‌లో ఉన్న క్వాలిటీ వేరు. దీని కారణంగా హెల్త్ సున్నితం అయ్యింది. ఇలాంటి పరిస్థితుల్లో జ్వరం వచ్చినా, జలుబు చేసినా సొంత వైద్యంపై అధారపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరిగింది. అలా చేయడం ఫలితంగా అస్పత్రుల చుట్టు తిరగాల్సిన రోజులు వస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం మనిషి లైఫ్ స్టైల్ బిఫోర్ కోవిడ్, ఆఫ్టర్ కోవిడ్ అని చెప్పుకుంటున్నారు. కోవిడ్ బారిన పడిన వారిలో ఎదో ఒక సమస్యతో ఇబ్బందులు పడుతున్న వారు కూడా ఉన్నారు. హెల్త్‌పై కేర్ పెరిగినప్పటికి చాలా మందికి సమస్యలు వస్తే చిన్న దానికి డాక్టర్‌ను సంప్రదించడం ఎందుకులే అని జనం లైట్ తీసుకుంటున్నారు. దీని కారణంగా అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వైద్యులు చెప్తున్నారు.

ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మార్కెట్‌లో వివిధ మెడికల్ షాపుల నుంచి షీట్ల కొద్ది ట్యాబ్లెట్లు కొంటున్న వారి సంఖ్య పెరిగినట్లు డాక్టర్లు చెబుతున్నారు. దీంతో ఏ రోగానికి ఏ మందు వాడాలి, ఏ మోతాదులో వాడాలి అనేది సంబంధిచిన డాక్టర్‌ని కలిస్తే చెప్పే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం సొంత వైద్యం, యుట్యూబ్ డైట్‌ను ఫాలో అవుతున్న వారు అధికంగా హెల్త్ ఇష్యూతో బాధపడుతున్న వారు ఎక్కువ శాతం అస్పత్రులకు వస్తున్నట్లు చెబుతున్నారు.

కోవిడ్ తరువాత వయసుతో సంబంధం లేకుండా హెల్త్‌తో పాటు ఫిట్‌నెస్ పై ఇంట్రెస్ట్ పెరిగింది. ఫిట్‌నెస్ ఉండాలంటె జిమ్, యోగా, రన్నింగ్, వాకింగ్ ప్రాపర్ డైట్ ఉండాలని అనుకుంటున్నారు. దీంతో సోషల్ మీడియాలో విచ్చలవిడిగా యూట్యూబ్ డైట్ షెడ్యూల్ వెలుస్తున్నాయి. వాటిని గుడ్డిగా ఫాలో అవుతున్నారు జనం. ఎవరికో ఒకరికి డైట్‌తో మేలు జరిగిందని, అది ప్రతి ఒక్కరికి మేలు చేస్తుందనే అలోచనతోనే జనం సొంత డైట్‌ను ఫాలో అవుతున్నారని డాక్టర్ల స్టడీలో గుర్తించినట్లు స్పష్టం చేస్తున్నారు.

జిమ్ ట్రైనర్ చెప్పాడనో, లేక మిలెట్ ప్రాపర్ డైట్ అని రైస్ మానేసి మిలెట్స్ తినడమే పనిగా పెట్టుకోవడమో లేక లిక్విడ్ డైట్ బెస్ట్ అని ఇంకొందరు ఇల రకరకాల డైట్‌ను ఫాలో అవుతూ ఇబ్బందులు కొని తెచ్చుకుంటున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. మార్కెట్‌లో జ్యూసెస్‌కు డిమాండ్ ఉంది. వెజిటెబుల్ జ్యూస్ అని, ఫ్రూట్ జ్యూస్ అని వాటిని పరిగడుపున తీసుకోవాలని రకరకాల రూమర్స్ స్ప్రెడ్ అవుతున్నాయి. అలాంటి ప్రకటనలను ఒకటికి రెండు సార్లు అలోచన చేసి తీసుకుంటే బెటర్ అని అడ్వైజ్ చేస్తున్నారు డాక్టర్లు.

# సిపిఐ, ఎఐటియుసి నేతల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పోలింగ్ అనంతరం రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో దాడులు, అల్లర్లు జరుగుతున్నాయి. చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థిపై విచక్షణా రహితంగా దాడి జరిగింది. అనంతపురం జిల్లా తాడిపత్రిలో గత 3 రోజులుగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలింగ్ అనంతరం తాడిపత్రిలో జరిగిన హింసాత్మక ఘటనలు, అల్లర్లను అణచివేయటంలో పోలీసులు విఫలం చెందారు. నిన్న తాడిపత్రిలో డిఎస్పి విఎస్ కె చైతన్య ప్రత్యేక పోలీసు బలగాలతో టిడిపి నేత జెసి ప్రభాకరరెడ్డితో సహా పలువురు తెలుగుదేశం సానుభూతిపరుల ఇళ్లను ముట్టడించి వీరంగం సృష్టించడం, పలువురిని ఇష్టారీతిన కొట్టడం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో దివ్యాంగుడైన కిరణ్ తలపై డిఎస్ పి చైతన్య లాఠీతో బలంగా కొట్టడంతో తీవ్ర గాయమై కిరణ్ పరిస్థితి విషమంగా మారింది. ఈ నేపథ్యంలో దివ్యాంగుడైన కిరణ్ను పరామర్శించేందుకు బయలుదేరిన సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి సి. జాఫర్, సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, సి. మల్లికార్జునలతో సహా సిపిఐ, ఎఐటియుసి నేతలైన ఎ.రాజారెడ్డి, రాజేష్, లింగమయ్య, ఇమామ్ తదితరులను పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. అని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ అన్నారు.

పోలింగ్ అనంతరం రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు వైఫల్యం చెందడం విచారకరం. పోలీసులు తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షాలపై దాడులకు, అక్రమ అరెస్టులకు పాల్పడడం దుర్మార్గం. తాడిపత్రి డిఎస్పి దాడిలో తీవ్రంగా గాయపడిన దివ్యాంగుడు కిరణ్ ను పరామర్శించేందుకు సిపిఐ నేతలు వెళ్ళటం నేరమా? అని ప్రశ్నిస్తున్నాం. తాడిపత్రిలో దమనకాండకు కారకులైన డిఎస్ పి చైతన్యను సస్పెండ్ చేయాలనిబీ అరెస్టు చేసిన సిపిఐ, ఏఐటియుసి నేతలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజాతంత్ర వాదులంతా పోలీసుల విపరీత చర్యలను, అక్రమ అరెస్టులను ఖండించాలని కోరుతున్నాం.

# బర్మాక్యాంపులోని దాడి కేసులో నిందితుని అరెస్టు

## ఇందులో రాజకీయ ప్రమేయం లేదు : డీసీపీ మేక సత్తిబాబు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కంచరపాలెం పరిధిలోని మహిళలపై జరిగిన దాడి వ్యక్తిగత గొడవలే తప్ప, రాజకీయ ప్రమేయం లేదని డిసిపి మేక సత్తిబాబు వివరణ ఇచ్చారు. ఈ మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసింది మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దాడి కేసును ఓట్లు కోసం జరిగిన దాడిగా తప్పుడు ప్రచారం జరుగుతుందని విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను వెల్లడించారు. స్థానిక బర్మా క్యాంప్, నూకాలమ్మ ఆలయం సమీపంలో సుంకర నూకరత్నం కుటుంబంతో నివాసం ఉంటున్నారు. ఆమె ఇంటికి సమీపంలో లోకేష్ తన కుటుంబంతో ఉంటున్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిన్నపాటి వివాదానికి ముందుగా నూకరత్నం, ఆమె కుటుంబ సభ్యులు లోకేష్ ఇంటిపై గొడవకు దిగి, వారి ఇంటిపై బీరు సీసాలు విసిరారు. ఇంటికి సమీపంలో ఉన్న లోకేష్ కు విషయం తెలిసి అక్కడికి చేరుకొని తన ఇంటిపై గొడవకు వచ్చిన నూకరత్నం ఆమె కుటుంబ సభ్యులను తిట్టడం ప్రారంభించాడు. దీంతో నూకరత్నం, ఆమె కుటుంబ సభ్యులు అక్కడికి రాగా వారిపై లోకేష్ కర్రతో దాడి చేయగా నూక రత్నం, ఆమె కుమార్తె, మరో యువకునికి గాయాలయ్యాయి. దీంతో గాయాలపాలైన వారంతా కేజీహెచ్ వెళ్లి అత్యవసర విభాగంలో చేరారు. అక్కడ బాధితులిచ్చిన ఎమ్మెల్సీ రిపోర్టు ప్రకారం పోలీసులు దాడికి పాల్పడిన లోకేష్, మరో నలుగురిపై కేసు నమోదు చేశారు. లోకేష్ ను రిమాండ్ కి తరలించారు. సమావేశంలో ఏసిపి అన్నెపు నరసింహామూర్తితో పాటు సిఐ ఎస్ భాస్కరరావు, కంచరపాలెం ఎస్సై దివ్యభారతి పాల్గొన్నారు.

# ఏపీలో హింసాత్మక ఘటనలు.. రంగంలోకి సిట్



ఆంధ్రప్రదేశ్లో సార్వత్రిక ఎన్నికల అనంతర చెలరేగిన హింసపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలకు పూనుకుంది.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలు అందజేసిన నివేదిక ఆధారంగా అధికారులపై వేటు వేసింది..

మరోవైపు.. ఈ హింసాత్మక ఘటనలపై రంగంలోకి దిగనుంది స్పెషల్ ఇన్వెస్టిగేట్ టీమ్ (సిట్).. ఎందుకంటే.. ఆ ఘటనలపై సిట్ వేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది.. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం సిట్ ఏర్పాటు చేస్తున్నారు.. ఎన్నికల అనంతరం జరిగిన ప్రతి హింసాత్మక ఘటన పైనా నివేదిక ఇవ్వనుంది సిట్.. పల్నాడు, మాచర్ల, నరసరావు పేట, తిరుపతి, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలపై దర్యాప్తు చేయనున్న సిట్.. అసలు అల్లర్లు చెలరేగింది ఎక్కడ? వాటికి బీజం వేసింది ఎవరు? హింసాత్మకంగా మారడానికి కారణాలు ఏంటి..? తదితర అంశాలపై అధ్యయనం చేయనుంది..

ఇక, తాజాగా విశాఖపట్నంలో జరిగిన ఘటననూ సిట్ పరిధిలోకి తేవాలా..? వద్దా..? అనే అంశంపై మల్లగుల్లాలు పడుడుతున్నారట అధికారులు.. మరోవైపు.. తాడిపత్రి ఘటనలో డీఎస్పీ చైతన్య తన పరిధి దాటి వ్యవహరించారని భావిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు. ఈ కోణంలో సిట్ దర్యాప్తు చేయాలని ఆదేశించే అవకాశం ఉందంటున్నారు.. ప్రతి ఘటన పైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.. రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఇప్పటికే ఎన్నిలక కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.. వివిధ ఘటనల్లో పోలీస్ అధికారుల వైఫల్యం కన్పించడంతో ఇప్పటికే.. బాధ్యులపై కేంద్ర ఎన్నికల కమిషన్ (సీఈసీ) వేటు వేసిన విషయం విదితమే.

# పార్టీ క్యాడర్, నాయకులుతో ఆత్మీయ సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం బిర్లా జంక్షన్ వద్ద బొత్స స్క్వేర్ ఫంక్షన్ హాల్ లో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు అధ్వర్యంలో పార్టీ క్యాడర్, నాయకులుతో ఆత్మీయ సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు గారు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో VKPCPIR చైర్మన్,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, వీఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ ,విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు, మాజీ వుడా చైర్మన్ రవి గారు,వైయస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం, పరిశీలకులు పీలా ఉమా రాణి, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు,పార్టీ మండల అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్ & డైరెక్టర్లు,అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు, జెసిఎస్ మండల కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, బూత్ ఏజెంట్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తగరపువలస లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ తగరపువలస లో ఈ నెల 18 న ఉచిత నేత్ర వైద్య శిబిరంనిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానికంగా విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వారు పేర్కొంటూ విశాఖ శంకర్ ఫౌండేషన్ నేత్ర ఆసుపత్రి, భీమిలి నీడి వెల్ఫేర్ సంఘము వెంపాడ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న శిబిరం లో పాల్గొన నున్న వైద్యులు, సిబ్బంది నేత్ర రోగులకు అన్ని రకాల నేత్ర పరీక్షల ను ఉచితం గా నిర్వహించి, అవసరమైన వారికి ఉచితం గా కంటి అద్దాలను కూడా ఈయనున్నారని కావున భీమిలి, తగరపువలస ప్రాంతాలలో గల నేత్ర రోగులు ఈఅవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని నిర్వహణ ప్రతినిధి వెంపాడ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సంప్రదించవలసిన నంబర్ :8500264289.

# గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం

**విజయనగరం:** జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మే 15వ తేదీ నుంచి ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించినట్టు కార్యదర్శి బి.లక్ష్మి వెల్లడించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు, గణితం, పేపర్ క్రాఫ్ట్, పుస్తక పఠనం, కథలు చెప్పడం, చదివించడం, పుస్తక సమీక్ష, డ్రామా, కవితలు, కంప్యూటర్ శిక్షణ, సంగీతం, డాన్స్, భగవద్గీత శ్లోకాలు, చదరంగం, క్యారమ్స్, యోగా వంటి అంశాల్లో ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని జిల్లాలోని విద్యార్థులు యీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలోని గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయ భవనంలో యీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లలను వేసవి శిక్షణ శిబిరంలో చేర్పించి సెలవులను సద్వినియోగం చేసుకొనేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ శిక్షణ శిబిరాలపై అదనపు సమాచారం కోసం 7995012482, 8008023401 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్టీల్ ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని స్టీల్ సిఐటియు గౌరవ అధ్యక్షులు జె అయోధ్యరామ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు మరియు మిత్రపక్షాల ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఈడి (వర్క్స్) కార్యాలయంలో వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో పెద్ద ఎత్తున జీతాలు చెల్లించాలని, పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేయాలని నినాదాలతో నినదించారు. ధర్నా అనంతరం ఈడి (వర్క్స్) సోబ్టికి వినతిపత్రం అందజేశారు.

ఈ ధర్నాను ఉద్దేశించి జె అయోధ్యరామ్ మాట్లాడుతూ ఉద్యోగులకు జీతాలు ప్రతి నెల 7వ తారీకు లోపు జీతాలు చెల్లించాలని చట్టం చెబుతోందని ఆయన అన్నారు. కానీ యాజమాన్యం దానికి విరుద్ధంగా గడచిన మూడు మాసాలుగా సకాలంలో జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగుల జీతాల కోసం కేవలం 90 కోట్లు చెల్లించకుండా కావాలనే యాజమాన్యం కుంటి సాకులు చెబుతుందని ఆయన వివరించారు. దీనిపై స్టీల్ సిఎండి ఇచ్చిన ఏ మాటను నిలబెట్టు కోలేదని ఆయన అన్నారు. తక్షణమే జీతాలు చెల్లించుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించారు.

స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ యాజమాన్యం వైఖరిని అడ్డుకోవాల్సిన గుర్తింపు యూనియన్ తన బాధ్యతను మరచి వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. తన అసమర్థతను అన్ని సంఘాల పైన బాధ్యతను నేడుతోందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి బాహాటంగా మద్దతు ఇచ్చిన ఐ ఎన్ టి యు సి నోరుమెదని ఆయన అన్నారు. కనుక ఈ పరిస్థితిని అధిగమించడానికి భవిష్యత్తులో ఆందోళనలను తీవ్రతరం చేయడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ దీనిని పూర్తిస్థాయిలో నడపడానికి అవసరమైన ప్రత్యామ్నాయ మార్గాలు అనేకం ఉన్న వీటిని పరిగణలోకి తీసుకోవటం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. దీనికి గల భూములు రాష్ట్రపతి పేరులో ఉన్నాయని వీటిని కర్మాగారం పేరున మార్చితే దీని విలువ పెరుగుతుందని, తద్వారా బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తాయని ఆయన వివరించారు. అలాగే దీనిని సెయిల్ లో విలీనం చేయడం ద్వారా దీనిని రక్షించవచ్చని ఆయన అన్నారు. ఈ పచ్చని చెట్టును నరికివేయాలని ప్రభుత్వ ఆలోచన విధానం మారాలంటే ప్రభుత్వంపై పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ మిత్రపక్షాల నాయకులు డి వి రమణారెడ్డి, డి సురేష్ బాబు, సిహెచ్ సన్యాసిరావు, స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు, గంగాధర్, నీలకంఠం, మరిడయ్య, పుల్లారావు, టి వి కె రాజు, బి మహేష్, వి మురళి, రాజు తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జి బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కం మైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్లో డీలర్షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# నేడు చోడవరంలో వాసవి జయంతి



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరంలో వేంచేసి ఉన్న. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈనెల 18న అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ కలగర్ల శేషగిరిరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఎస్.ప్రభాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు నగర సంకీర్తన, అనంతరం పల్లకి సేవ ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయని భక్తులందరూ పాల్గొని విజ్ఞప్తి చేశారు.

# కుటుంబ సమేతంగా జాతరకు హాజరైన ధర్మశ్రీ



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కుటుంబ సమేతంగా పైడితల్లి అమ్మవారి జాతరకు హాజరయ్యారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి దగ్గరలో గల కొత్తూరు మామిడివాడలో మూడు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవానికి హాజరై గురువారం కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నికలలో అలసిపోయినా అయన కుటుంబ సభ్యులతో జాతరకు హాజరై ఉపశమనం పొందారు.

# ఈ.వి.ఎం. స్ట్రాంగ్ రూంల భద్రత ఏర్పాట్లు పరిశీలించిన రత్నాకర్




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీసు ప్రాంగణం వద్ద ఫ్యూచర్ వరల్డ్ స్కూలు ఆవరణలో ఎన్నికలకు సంబంధించిన ఈ.వి.ఎం.లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ శుక్రవారం పరిశీలించారు. అదేవిధంగా అక్కడ ఈ.వి.ఎం.లకు ఏర్పాటు చేసిన మూడంచెల భద్రతను, ఈవిఎంలు దాచి ఉంచిన స్ట్రాంగ్ రూములకు వేసిన సీల్స్‌ను వీడియో ద్వారా పరిశీలించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు మరియు ఏజెంట్లు సీసీ లైవ్ కెమెరాల పుటేజీలను బయట తనిఖీ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టిని కోరామని చెప్పారు. ఇందుకు అనుగుణంగా కలెక్టరు అంగీకరించి ఈవీఎంల భద్రతకు ఏర్పాటుచేసిన కెమెరాల లైవ్ పుటేజీని అభ్యర్థులు మరియు ఎన్నికల ఏజెంట్లు పరిశీలించేందుకు ఈరోజు మధ్యాహ్నం నుంచి ఏర్పాట్లు చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారన్నారు. అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కి చీఫ్ ఎన్నికల ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న రత్నాకర్ అక్కడ పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# విజయవంతంగా ముగిసిన వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం




విజయనగరం, (విశాఖ సమాచారమ్): శ్రీ రామనారాయణం ప్రాంగణం, వారధి కార్యక్రమం లో భాగంగా మూడు రోజులు పాటు ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది .శ్రీ రామాయణం లో పాత్రలు, విలువలు , వాటిని ఆచరించడం గురించి , తవాస్మి, మనస్వీ, తపస్వి పుస్తకాలు రచయిత శ్రీరామ చక్రధర్ , తవాస్మి బృందం జాహ్నవి రెడ్డి , శారద దీప్తి ఇంతకముందు ఎప్పుడు లేనివిధంగా సరికొత్త రీతిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పిల్లలందరికీ రామాయణం మీద క్విజ్ నిర్వహించారు, ఈ 3 రోజులు క్విజ్ లో గెలుపొందనవారికి ప్రోత్సాహక బహుమతులు ట్రస్టు సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు అందజేశారు.

# అయ్యప్ప దేవాలయం వద్ద గల ఫాస్ట్ ఫుడ్ కేంద్రాన్ని తొలగించాలి

## అయ్యప్ప స్వామి సేవా సంఘం






భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక బీచ్ రోడ్ వద్ద గల అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం లో ఉన్న ఫాస్ట్ ఫుడ్ కేంద్రాన్ని తొలగించాలని వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘము జోనల్ కమిషనర్ ను కోరింది.ఈ మేరకు సంఘము సభ్యులు గురువారం స్థానిక జోనల్ కార్యాలయం కు వెళ్లి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం బీచ్ రోడ్ వద్ద అయ్యప్ప దేవాలయం నిర్మించినది మొదలు నేటి వరకు 365 రోజులు దేవాలయం, దేవాలయం ప్రక్కన గల అయ్యప్ప ధ్యాన మందిరం లో నిత్యపూజలు నిర్వహిస్తున్నన్నారు. అయ్యప్ప స్వాముల దీక్షా సమయం లో 47 రోజుల పతి నిత్యాన్నదానం కూడా నిర్వహిస్తున్నామని దీని వల్ల ఆ ప్రాంతం అంతా ఆధ్యాత్మిక మాయం అవ్వడం నిత్యం చాలామంది ధ్యాన మందిరం కు ధ్యానం కూడా చేస్తున్నారని వారు అన్నారు. ఇది ఇలా ఉంటే ధ్యాన మందిరం పక్కన వెలసిన ఫాస్ట్ ఫుడ్ కేంద్రం ఏర్పాటు అవ్వడం, నిత్యం మాంసాహార తినుబండారాలు వండి అమ్ముతుండడం వల్ల ఆధ్యాత్మిక పరులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. కావున అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని వారు కోరారు.

# బొజ్జన్న కొండ చరిత్ర విశిష్టత అన్న అంశంపై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈ నెల 23 న 2568 వ బుద్ధ జయంతి (బుద్ధ పూర్ణిమ) సందర్భముగ స్థానిక సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యం లోఅనకాపల్లి జిల్లా స్థాయి లో అతి పురాతన బౌద్ధ క్షేత్రం శంకరం గ్రామం లో గల ప్రముఖ పర్యాటక కేంద్రం " బొజ్జన్న కొండ " చరిత్ర..విశిష్టత విశేషాలు " అన్న అంశముపై అనకాపల్లి జిల్లా లో గల 6 వ తరగతి నుండి ఇంటర్ వరకు గల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు బల్లా నాగభూషణం తెలిపారు ఈ పోటీలలో పాల్గొను విద్యార్థులు 4 అరఠావు పేజీలకుమించకుండా వారి స్వదస్తూరితో తెలుగు భాషలో వ్రాసి ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపుగా మా ఎడ్రస్‌కు స్వయంగా గాని, పోస్ట్ ద్వారా గాని,లేక మా వాట్సాప్ నంబరుకు గానిపంపించ వలసి ఉంటుందని సంస్థ అధ్యక్షులు నాగభూషణం తెలియ చేసారు ఈ పోటీలలో పాల్గొనే వారికి ఏ విధమైన ప్రవేశ రుసుము లేదని, ఈ పోటీలలో విజేత లకు ఈనెల 23న గురువారం 2568 బుద్ధ జయంతి నాడు ఉదయం గౌరవ అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రములు, మెడల్స్ మరియు గిఫ్టలను బహుమతులుగ అందజేస్తామని బల్లా తెలియచేసారు. ఈ పోటీల వలన మన జిల్లా లో గల అతి ప్రాచీన కాలం నాటి ప్రముఖ బౌద్ధ పర్యాటక కేంద్రం " బొజ్జన్న కొండ " యొక్క ప్రాముఖ్యత..విశిష్టత ...చరిత్ర విద్యార్థుల లో అవగాహన పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని విద్యార్థుల తల్లి తండ్రులు కూడా వారిని ప్రోత్సహించి ఈ పోటీలలో పాల్గొనేలా సహకరించాలని బల్లా నాగభూష ణము తెలియ చేసారు.. వివరాలకు ఫోన్ నెంబర్లు...సెల్..8977020615మరియు 9493256300 సంప్రదించవలసిందిగావారు కోరారు.

# రక్తపోటు పట్ల అప్రమత్తంగా వుండాలి

## జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రక్తపోటు (బి.పి) పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తత తో వుండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.హేమంత్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మే,17 "ప్రపంచ రక్తపోటు దినం" సందర్భంగా జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కాలంలో సమాజంలో రక్తపోటు బాధితుల సంఖ్య పెరుగుతున్నదని చెప్పారు. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లోపించడం, ఫాస్ట్ ఫుడ్స్ కారణంగా చిన్న వయసులోనే రక్తపోటుకు గురవుతున్నారన్నారు. 30 సం.లు దాటిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా రక్తపోటు (బి.పి) పరీక్షలు చేయించుకోవాలన్నారు. తగిన మందులు వాడాలని, నడక, వ్యాయామం చేయాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అసంక్రమిత వ్యాధుల నివారణ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్ఠికాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. డాక్టరు సలహా ప్రకారం తగిన చికిత్స తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కేంద్ర ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థినులచే జిల్లా ఆసుపత్రి నుండి నెహ్రూచౌక్ వరకు రక్తపోటు పై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుటుంబ వైద్య విధాన సమన్వయ కర్త డాక్టర్ వీరజ్యోతి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ శివరామకృష్ణ, ఎపిడమాలజిస్ట్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ-ఆఫీస్ అప్ గ్రేడ్ ముసుగులో రికార్డులు గల్లంతు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో ప్రస్తుత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా 'ఈ-ఆఫీస్ వెర్షన్ అప్ గ్రేడ్' ముసుగులో సేవలు నిలిపివేయడం తగదని పబ్లిక్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. ఈ నెల 17 నుంచి 25 వరకు అప్‌గ్రేడ్ పేరుతో ఈ-ఆఫీస్‌ను ప్రభుత్వం మూసివేస్తుందని, దీనివల్ల అక్రమాలు జరిగే వీలుందన్నారు. ఇప్పటికే పలు కీలకమైన రికార్డులు గల్లంతయ్యాయని, రాష్ట్ర హైకోర్టు ఆదేశించినా ప్రభుత్వ వెబ్‌సైట్ (www.apegazette.cgg.gov.in, www.goir.ap.gov.in)లలో ప్రభుత్వ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో పెట్టకపోవడం బట్టి పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రశ్నించాల్సి వస్తుందన్నారు. గత 5 ఏళ్లలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను వెబ్‌సైట్‌లలో పూర్తి స్థాయిలో పెట్టకుండా ప్రభుత్వం రహస్యంగా ఉంచిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఈ-ఆఫీస్ వెర్షన్ మార్పు కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదన్నారు. అన్ని హెచ్‌వోడీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే సీసీ కెమెరాలు ఉన్న చోట పరిశీలన చేయాలని, ఫిజికల్ డాక్యుమెంట్లు, డిజిటల్ డాక్యుమెంట్లు, అన్ని ఫైళ్లు, నోట్ ఫైలు ్లు, రికార్డులు మాయం కాకుండా భద్రపరిచేలా తగిన చర్యలు తీసుకోవాలని వెంకటరమణ కోరారు. కొద్దిరోజుల క్రితం నిబంధనలకు విరుద్ధంగా పలు రికార్డులను సిఐడీ కాల్చివేయడం, ప్రభుత్వ రికార్డుల మాయం ఆరోపణలపై ఫిర్యాదులందినా ఎలాంటి చర్యలు లేని నేపథ్యంలో తక్షణం ఈ-ఆఫీస్ వెర్షన్ అప్ గ్రేడ్‌ను నిలుపదల చేసేలా ఆదేశించాలని రాష్ట్ర గవర్నర్‌ను వెంకటరమణ కోరారు. ఈ మేరకు ఆయన గవర్నర్‌కు. కేంద్ర సిబ్బంది, ప్రజా సమస్యలు ఫించన్ల మంత్రిత్వ శాఖకు ఈ-మెయిల్ లేఖలు పంపారు.

# శ్రీ క్షేత్రంలో ధైర్యలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు




విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధైర్యలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు గావించారు .శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమధైర్యలక్ష్మి అమ్మ వారికి పంచామృతభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవం, ఖంభోలాజ్ సాహిత్య సేవా సంస్థ ద్వారా శీఘ్ర ఆన్లైన్ కవిత్వ సదస్సు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శీఘ్ర ఆన్లైన్ కవి సమ్మేళనం శుక్రవారం నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె.వి. శర్మ అతిథులకు విశాఖపట్నం నుండి సరస్వతి వందన హాజరైన విశిష్ట అతిథుల పరిచయం, వేదికపై ప్రీతి పర్మార్ 503 మంది కవులు తమ సృజనలను స్క్రీన్పై ప్రదర్శించారు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, బీహార్ తదితర కవులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 9 గంటలకు జాతీయ గీతాలాపన వేదిక ఆర్ మెహతా నీలేష్ రాథోడ్ నీల్ జీ భారత్ మాతా కీ జై నాదో వీడ్కోలు పలుకుతూ సర్టిఫికెట్లు సిద్ధం చేశారు.

# ట్యాంకు లోపల విద్యార్థి మృతదేహం, పాఠశాలకు నిప్పు




పాట్నా: బీహార్‌లోని పాట్నాలో శుక్రవారం ఉదయం దారుణం చోటుచేసుకుంది. డిగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్జీఛాక్ సమీపంలోని ఓ పాఠశాల ఆవరణలో ఉన్న ట్యాంకులో విద్యార్థి మృతదేహం కనిపించడంపై స్థానికులు ఆగ్రహంతో ఊగిపోయారు. రోడ్డును దిగ్బంధించడంతో పాటు ఆ పాఠశాలకు నిప్పుపెట్టారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక శకటాలు మంటలను అదుపుచేశాయి.

సంఘటన వివరాల ప్రకారం, రోజువారీ స్కూలు ముగిసిన తరువాత ట్యూషన్ కోసం మూడేళ్ల బాలుడు పాఠశాలకు వెళ్లాడు. ఇంటికి తిరిగి వస్తుండగా ట్యాంకులో పడ్డాడు. పాఠశాల ట్యాంకులో బాలుడి మృతదేహం కనుగొన్నట్టు పోలీసులు చెప్పారు. రాత్రి పొద్దుపోయిన తర్వాత తమకు బాలుడి తల్లిదండ్రుల నుంచి సమాచారం అందటంతో పోలీస్ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని సాక్ష్యాలను సేకరించినట్టు చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్ ప్రకారం బాలుడు స్కూలులోకి వెళ్లినట్టు ఉంది కానీ తిరిగి బయటకు వచ్చినట్టు లేదని పాట్నా ఎస్పీ చంద్రప్రకాష్ తెలిపారు. మృతదేహాన్ని దాచిపెట్టి ఉండవచ్చనే అనుమానంతో హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని ప్రశ్నిస్తున్నట్టు వివరించారు.

# ఇంట్లో ఎంత బంగారం ఉంచుకోవచ్చో తెలుసా?



పెళ్లైన మహిళలు 50 తులాలు, పెళ్లి కాని మహిళలు 25 తులాలు, మగవారు 10 తులాల బంగారాన్ని నగల రూపంలో ఇంట్లో ఉంచుకోవచ్చు. 1994 సీబీడీటీ సర్క్యులర్ ప్రకారం ఈ పరిమితికి లోబడి ఉన్న బంగారం జోలికి ఐటి అధికారులు రారు. పరిమితికి మించి ఉన్నా, వారసత్వంగా పెద్ద మొత్తంలో ఆభరణాలు వచ్చినా వాటికి సాక్ష్యాలు చూపించాలి. లేదంటే జప్తు చేస్తారు. కాగా బిస్కెట్లు, కడ్డీల రూపంలో ఉన్న గోల్డ్ గురించి ఈ సర్క్యులర్ లో ప్రస్తావించలేదు.

# దివ్యాంగ బాలికల హాస్టల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

విజయనగరం: విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నగరంలోని తహశీల్దారు కార్యాలయ సమీపంలో నడపబడుతున్న విభిన్నప్రతిభా వంతుల బాలికల హాస్టల్‌లో 30 ఖాళీలు వున్నాయని, వీటిలో2024-25 సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆ శాఖ జిల్లా అధికారి జి.వి.బి.జగదీష్ తెలిపారు. 1 నుంచి 10వ తరగతుల్లోను, ఇంటర్ ఆపై తరగతులు చదువుతున్న విభిన్నపతిభావంతులైన బాలికలకు ఇందులో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రవేశం పొందిన వారికి ఉచితంగా భోజన, వసతితో పాటు కాస్మొటిక్ ఛార్జీలు, సంవత్సరానికి నాలుగు జతల యూనిఫాంలు, నోటు పుస్తకాలు, ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

వసతిగృహంలో ప్రవేశం పొందగోరే బాలికలు సదరం ధృవీకరణ పత్రం ప్రకారం 40శాతం అంగవైకల్యం కలిగివుండాలన్నారు. గ్రామ సచివాలయం నుంచి జారీచేసిన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలతోపాటు బదిలీ ధృవీకరణ పత్రం(టిసి), రేషన్ కార్డు, ఆధార్, స్టడీ సర్టిఫికెట్ తదితర ధృవపత్రాలను జతచేసి తమ దరఖాస్తులను విభిన్నప్రతిభావంతుల సంక్షేమశాఖ కార్యాలయానికి అందజేయాలని కోరారు.

ఆసక్తి కలిగిన విద్యార్థినులు నగరంలోని తహశీల్దారు కార్యాలయం సమీపంలోని విభిన్న ప్రతిభావంతుల బాలికల వసతిగృహాన్ని నేరుగా సంప్రదించాలని సూచించారు. ఇతర సమాచారం, వివరాల కోసం 9100685216 ఫోన్ నెంబరు ద్వారా మేట్రిన్ ను సంప్రదించాలని కోరారు.

# సినిమా



## నీల్ - ఎన్టీఆర్.. ఇంతకంటే పవర్ఫుల్ టైటిల్ ఉంటుందా



జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజుకు సమయం దగ్గర పడుతుండడంతో ఫ్యాన్స్ అయితే అప్డేట్స్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తూ ఉన్నారు. మే 20 న విడుదల కానున్న 'దేవర' సినిమాలోని 'ఫియర్ సాంగ్' తో అసలు బజ్ మొదలు కానుంది. అనిరుధ్ స్వరపరిచిన ఆ సాంగ్ తప్పకుండా పాన్ ఇండియా మార్కెట్ లో మంచి హైప్ క్రియేట్ చేస్తుందనే హోప్స్ తో ఉన్నారు. అయితే ఈ సంతోషం ఇంకా పెంచడానికి మరో విషయం కూడా ఉంది. 'దేవర' తర్వాత ఎన్టీఆర్ నటించబోయే తదుపరి సినిమా గురించి అందరికీ తెలిసిన విషయమే. 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రాబోతున్న ఆ బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ తప్పకుండా అంతకుమించి అనేలా ఉంటుందని చెప్పవచ్చు. ఇప్పటికే దేవర సినిమాలో ఘోరమైన యాక్షన్ సీక్వెన్సెస్ ఉంటాయని ఒక క్లారిటీ వచ్చేసింది. ఇదే ఇలా ఉంటే ఎన్టీఆర్-నీల్ కాంబినేషన్ సినిమా మాటలకు అందని రేంజ్ లో ఉంటుందని అంటున్నారు. ఇక టైటిల్ విషయంలో కూడా గాసిప్స్ పుట్టుకొస్తున్నాయి. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే పవర్ఫుల్ టైటిల్ పరిశీలనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ టైటిల్ కథకు మరియు యాక్షన్ సీక్వెన్సెస్ కు సరిపోయేలా ఉండటంతో, చిత్రయూనిట్ ఈ టైటిల్ పై ఆసక్తిగా ఉందని సమాచారం. 'డ్రాగన్' అనే శక్తివంతమైన టైటిల్ ఎన్టీఆర్ ఇమేజ్ కు కరెక్ట్ గా సరిపోతుంది. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ లాంటి పవర్ హౌసెస్ కలిసినప్పుడు, 'డ్రాగన్' కంటే సరైన టైటిల్ మరొకటి ఉండదు. ఇది ఎన్టీఆర్ అభిమానులకు మరింత కిక్ ఇస్తుంది. అంతే కాకుండా, ఈ టైటిల్ మరియు ప్రీ-లుక్ పోస్టర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మే 20 న విడుదల చేయాలని యూనిట్ భావిస్తోందట. ఈ టైటిల్ నిజంగా ఖరారైతే, ఎన్టీఆర్ అభిమానులు విపరీతంగా సంతోషిస్తారు. అభిమానుల ఊహలను దాటిపోయేలా ఉన్న 'డ్రాగన్' టైటిల్ నిజంగా సెట్టయితే ఈ సినిమా, విడుదలకు ముందే భారీ అంచనాలు పెంచుతోంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. 'దేవర' సినిమా నుండి 'ఫియర్ సాంగ్' విడుదలతో పాటు, ఈ కొత్త ప్రాజెక్టు గురించి కూడా అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి డ్రాగన్ అనే ఆ కొత్త టైటిల్ ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. ఇక ఈ ప్రాజెక్టు మొదలవ్వడానికి కాస్త ఎక్కువ టైమ్ పట్టేలా ఉంది. ముందుగా నీల్ ప్రభాస్ తో సలార్ 2 ని ఫినిష్ చేయనున్నాడు. ఇక ఈ లోపు ఎన్టీఆర్ దేవర 1తో పాటు వార్ 2 షూట్ ఫినిష్ చేయనున్నాడు.

## సలార్ 2.. మరో భయంకరమైన పాత్ర




ప్రభాస్ నటిస్తున్న సలార్ 2 ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈసారి ప్రభాస్ లేకుండా షూటింగ్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. అందుకు కారణం, ప్రభాస్ నెక్స్ట్ ప్రాజెక్టు "కల్కి 2898 ఏడి" సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉండనున్నారు. ఈ విషయంలో త్వరలోనే ఒక అప్డేట్ రాబోతోంది. ఇక సినిమాలో స్టార్ట్ క్యాస్ట్ ఏ రేంజ్ లో ఉందో స్పెషల్ గా చెప్పనవసరం లేదు. సలార్ 1లో భయంకరమైన సైకో విలన్స్ హైలెట్ గా నిలిచారు. ఇక సెకండ్ పార్ట్ శౌర్యంగాపర్వంలో అంతకు మించి అనేలా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సలార్ 2 చిత్రాన్ని హోంబలే ఫిలిమ్స్ నిర్మిస్తోంది. ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రీయా రెడ్డి, శ్రుతి హాసన్, మరియు టిన్ను ఆనంద్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఇక లేటెస్ట్ గా వినిపిస్తున్న టాక్ ప్రకారం సినిమాలో మరో భయంకరమైన క్యారెక్టర్ ప్రవేశించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రసిద్ధ మలయాళ నటుడు షైన్ టామ్ చాకో ఈ ప్రతిష్టాత్మక సీక్వెల్ లో కీలక పాత్ర పోషించనున్నారట. షైన్ టామ్ చాకో పాత్రకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడి కాలేదు, కానీ అతని పాత్ర పవర్ఫుల్ గా ఉండబోతుందని టాక్స్ వినిపిస్తున్నాయి. మలయాళ సినీ పరిశ్రమలో తన ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న షైన్ టామ్ చాకో విలన్ పాత్రలతో ఒక వైబ్ క్రియేట్ చేయగలడు. నాని నటించిన దసరా సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితమయ్యాడు. ఇప్పుడు సలార్ 2 లో అతను భాగమైతే, తెలుగు సినీ పరిశ్రమలో తన కెరీర్ మరింత మెరుగుపడే అవకాశం ఉంది. షైన్ టామ్ చాకో టాలీవుడ్ లో తన తొలి అడుగు వేస్తూ, దసరా సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సలార్ 2 లో అతని పాత్ర ఏవిధంగా ఉంటుందోనని ప్రేక్షకులు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ అవకాశం అతని కెరీర్ కి పెద్ద మలుపు తీసుకురావచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సలార్ 2 ప్రాజెక్ట్ పై అంచనాలు ఇప్పటికే గట్టిగా ఉన్నాయి. హై వోల్టేజ్ కాంబినేషన్ లో రూపొందిన ఈ చిత్రం, సలార్ విజయాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో షైన్ టామ్ చాకో పాత్ర ఈ సినిమాకు కొత్త ఉత్సాహం తెచ్చిపెట్టనుంది. అతని పాత్ర గురించి మరిన్ని వివరాలు తెలియజేయాల్సి ఉంది. ఇక సలార్ సినిమా షూటింగ్ ను ఇదే ఏడాదిలో ఫినిష్ చేయాలని దర్శకుడు ప్రణాళికలు రచిస్తూ ఉన్నాడు. ఇక సినిమాను వచ్చే ఏడాది సమ్మర్ తర్వాత విడుదల చేయాలని కూడా అనుకుంటున్నారు. మరి ఈ ప్లాన్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి. సలార్ 2 తర్వాత దర్శకుడు ప్రశాంత్ ఎన్టీఆర్ తో తన తదుపరి ప్రాజెక్టును మొదలుపెట్టనున్నాడు.

## కంగువా.. తెలుగు డీల్స్ ఎలా ఉన్నాయంటే..?



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, యాక్షన్ చిత్రాలు దర్శకుడుగా పేరు తెచ్చుకున్న శివ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న పాన్ వరల్డ్ మూవీ కంగువా. ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గా 38 భాషలలో రిలీజ్ చేయడానికి చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తుంది. 300 కోట్లకు పైగా బడ్జెట్ తో టైం ట్రావెల్ కాన్సెప్ట్ తో ఈ సినిమా రెడీ అవుతోంది. ఇప్పటికే కంగువా టీజర్ ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆకట్టుకుంది. కచ్చితంగా ఈ సినిమా వరల్డ్ వైడ్ గా వండర్స్ క్రియేట్ చేస్తుందని చిత్ర యూనిట్ అంచనా వేస్తుంది. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ అదిరిపోయే బ్యాగ్రౌండ్ మ్యూజిక్ కంగువా సినిమాకి అందించినట్లుగా టీజర్ తోనే స్పష్టమైనది. ఈ చిత్రంలో సూర్య రెండు విభిన్నమైన పాత్రల్లో 2 టైం లైన్స్ లలో కనిపిస్తున్నాడు. అందులో ఒకటి ట్రైబల్ వారియర్ క్యారెక్టర్ కావడం విశేషం. ఈ పాత్ర చాలా వైలెంట్ గా ఉండబోతుందని తెలుస్తోంది. కంగువా టీజర్ని దర్శకుడు శివ ట్రైబల్ వారియర్ క్యారెక్టర్ మీదనే డిజైన్ చేసి ప్రేక్షకులకు అందించారు. ఈ మూవీలో బాబీ డియోల్ ప్రతి నాయకుడిగా కనిపిస్తున్నాడు. దిశాపటాని హీరోయిన్ గా చేసింది. ఇదిలా ఉంటే ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన బిజినెస్ మొదలైపోయింది. డిజిటల్ రైట్స్ ని నెట్ ఫ్లిక్స్ సంస్థ 100 కోట్ల ధరకి కొనుగోలు చేసిందని ఒక టాక్ అయితే వినిపిస్తోంది. ఇప్పుడు తెలుగు వెర్షన్ కోసం బడా డిస్ట్రిబ్యూటర్లు పోటీపడుతున్నట్లుగా తెలుస్తోంది. అయితే నిర్మాతలు మాత్రం ఏపీ తెలంగాణ కలిపి ఏకంగా 30 నుంచి 40 కోట్ల వరకు రావాలనే ఆలోచనలో ఉన్నట్లు టాక్ వస్తోంది. డిస్టిబ్యూటర్స్ భారీగా ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. అయితే ఇంకా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన డీల్ క్లోజ్ అవ్వలేదంట. యూవీ క్రియేషన్స్ మరొక నిర్మాణ సంస్థలతో కలిపి కంగువా మూవీని నిర్మిస్తోంది. మూవీ అవుట్ పుట్ చూసిన తర్వాత యూవీ వాళ్లే స్వయంగా తెలుగులో రిలీజ్ చేస్తారా? లేదంటే వేరే వాళ్ళకు ఇస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఒకవేళ 30 నుంచి 40 కోట్ల మధ్యలో తెలుగు వెర్షన్ డీల్ క్లోజ్ అయితే కచ్చితంగా అది రికార్డు అవుతుందని చెప్పొచ్చు. ఇప్పటివరకు సూర్య కెరీర్ లో ఏ మూవీ కూడా ఈ స్థాయిలో తెలుగునాట బిజినెస్ చేయలేదు. కంగువా టీజర్ కి వస్తోన్న స్పందన నేపథ్యంలో కచ్చితంగా తెలుగులో కూడా ఈ సినిమాకి మంచి ఆదరణ ఉంటుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. అలాగే డిస్ట్రిబ్యూటర్స్ కూడా సినిమాపై మంచి అంచనా వేస్తున్నారు. సినిమా థియేట్రికల్ బిజినెస్ గట్టిగానే ఉండే అవకాశం ఉంది.

## వర్షాలు కురిసే వేళ ఇలా అగ్గి రాజేసిందేమిటి!



ప్రముఖ నటి తనూజా కుమార్తె .. బాలీవుడ్ అందాల కథానాయిక కాజోల్ సోదరి అయిన తనీషా ముఖర్జీ సినిమాలతో కంటే ప్రేమాయణాలతోనే నిరంతరం చర్చల్లో నిలిచింది. ఈ భామ లవ్ లైఫ్‌లో హెచ్చు తగ్గులు ఎదుర్కొన్నారు. ఉదయ్ చోప్రా, అర్మాన్ కోహ్లితో తనీషా ఎఫైర్స్ అభిమానులు సహా మీడియా దృష్టిని ఆకర్షించాయి. కానీ దురదృష్టవశాత్తు ఆ ప్రేమలు ఎక్కువ కాలం కొనసాగలేదు. మధ్యలోనే వీగిపోయాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనీషా తన వ్యక్తిగత జీవితం, వివాహ ప్రణాళికల గురించి ఓపెనైంది. తనీషా మాట్లాడుతూ ఇద్దరు బోయ్ ఫ్రెండ్స్ తో బ్రేకప్ గురించి వెల్లడించింది. ప్రజలు తనపై ఆసక్తిగా ఉన్నారని ఉంటే ఉండనివ్వమని కూడా వ్యాఖ్యానించింది. వారికి అన్ని హక్కులు ఉన్నాయి. ప్రైవేట్‌గా ఉండటానికి నాకు అన్ని హక్కులు ఉన్నాయి అని తనీషా గంభీరంగా అంగీకరించింది. పెళ్లి అనే అంశంపై మాట్లాడుతూ 'పెళ్లి అనేది అర్థం చేసుకునే సరైన వ్యక్తులను కనుగొనే అద్భుతమైన సంస్థ అని నేను భావిస్తున్నాను.. ఇది చాలా అందంగా ఉంటుంది. నా విషయానికొస్తే.. నేను ఎల్లప్పుడూ ప్రపోజ్ చేస్తూ ఉంటాను.. దేవుడు ఎల్లప్పుడూ పార వేస్తూ ఉంటాడు! అని నిరాశను వ్యక్తం చేసింది. ప్రతి ఒక్కరూ వృద్ధాప్యానికి ముందే ప్రత్యేకమైన వ్యక్తిని కనుగొనాలని కోరుకుంటారని కూడా కన్ క్లూజన్ ఇచ్చింది. తనీషా తన గత సంబంధాలు తన ఎదుగుదలకు ఎలా సహాయపడ్డాయి? అనేదాని గురించి మాట్లాడింది. ఎఫైర్లు స్వీయ-అవగాహనను నేర్పాయి. బలమైన వ్యక్తిగా మలిచాయి. ఈ ప్రపంచంలో వేర్వేరు వ్యక్తులు ఉన్నారని ..అందరూ మనలాగే ఆలోచించరని నేను గ్రహించాను. నేను చిన్నతనంలో ఏం చేస్తున్నానో నాకు తెలియదు. నేను క్రేజీగా క్రూరంగా ఉన్నాను! అని తనీషా అంది. తన మొదటి బోయ్ ఫ్రెండ్ అర్మాన్ కోహ్లితో విడిపోవడం చాలా నేర్పించిందని అంగీకరించింది. "ప్రముఖ చిత్రనిర్మాత యష్ చోప్రా కుమారుడు ఉదయ్ చోప్రాతో తన సంబంధం గురించి తనీషా ఓపెనైంది. దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే చిత్రీకరణ సమయంలో ఉదయ్, నేను ప్రేమలో పడ్డాము. దాదాపు 10-15 సంవత్సరాల క్రితం నాటి విషయం. మేము స్నేహితులం అయ్యాము. ఎప్పటికీ అలాగే కొనసాగాము. ఆ సినిమా సమయంలో మేము మరింత దగ్గరయ్యాము. ఆపై ప్రేమలో పడ్డాం. ఇది మాకు సహజమైన పురోగమనం" అని చెప్పింది.

అయితే మా మధ్య సంబంధం 2 సంవత్సరాలలో ముగిసిందని .. మానసికంగా కఠినంగా మారామని తెలిపింది. మరోవైపు తనీషా ముఖర్జీ లేటెస్ట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఈ వేసవిని మరింత వేడిగా మార్చేస్తున్నాను అంటూ తనీషా బికినీ ఫోటోలను ఇన్ స్టాలో షేర్ చేయగా అవి ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. తనీషా బికినీలో సంథింగ్ స్పెషల్ గా హాట్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు.

## శ్రీలీల.. హార్ట్ బీట్ పెంచేలా ఆ వయ్యారమేంటీ..



గ్లామరస్ బ్యూటీ శ్రీలీల పెళ్లిసందడి మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టి, రవితేజ తో చేసిన ధమాకా సినిమాతో బాక్సాఫీస్ ను బ్లాస్ట్ చేసేసింది. ఆ మూవీతో వచ్చిన క్రేజ్ తో ఆమె టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. కానీ ఆ తర్వాతి సినిమాలు ఆశించినంత సక్సెస్ ఇవ్వకపోవడంతో ఆమె కెరీర్ లో కొన్ని ఆటుపోట్లు వచ్చాయి. 2023లో శ్రీలీల నటించిన నాలుగు సినిమాలు విడుదలయ్యాయి. వీటిలో భగవంత్ కేసరి మాత్రమే మంచి హిట్ టాక్ అందుకుంది, మిగతా మూడు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. తాజాగా సంక్రాంతికి వచ్చిన గుంటూరు కారం కూడా మిక్స్డ్ టాక్ తోనే సరిపెట్టుకుంది. విజయ్ దేవరకొండ - గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్టు నుంచి ఆమె తప్పుకోవడం, నితిన్ రాబిన్ హుడ్ మూవీ కూడా మిస్సవ్వడం వంటి పరిణామాలు ఆమెకు కొంత నిరాశ కలిగించాయి. ఈ పరిణామాల మధ్య, శ్రీలీల కొంత సైలెంట్ గా ఉంటూ, కెరీర్ పరంగా ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఆమె కొత్త స్క్రిప్ట్ ల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని నిర్ణయించుకుంది. అలాగే సోషల్ మీడియాలో కూడా ఈమధ్య మళ్ళీ గ్లామర్ లుక్స్ తో స్పీడ్ పెంచుతోంది. రీసెంట్ గా ఆమె పోస్ట్ చేసిన ఫొటోలు చూస్తే స్టన్ అవ్వాల్సిందే. బ్లాక్ కలర్ టాప్, బ్లూ జీన్స్ లో వయ్యారంగా స్టిల్స్ ఇచ్చింది. ఇక ఆ ఫొటోలతో అమ్మడు తన లుక్స్ తోనే మాయ చేసేసింది. శ్రీలీల ఎలా కనిపించినా అందమే అనేలా ఆమె ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక రీసెంట్ గా ఆమెకు ఓ పెద్ద ఛాన్స్ వచ్చినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కు జోడీగా శ్రీలీల నటించే అవకాశం ఉందట. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో అజిత్ హీరోగా తెరకెక్కుతున్న గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో శ్రీలీల హీరోయిన్ గా ఎంపిక అయినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని మార్క్ ఆంటోనీ ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ ఆమెను సంప్రదించగా, కథ నచ్చి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. ఈ ప్రాజెక్ట్ పై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఈ వార్త తెలియగానే శ్రీలీల అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ ప్రాజెక్ట్ తో శ్రీలీల కెరీర్ గ్రాఫ్ పూర్తిగా మారిపోతుందని వారు భావిస్తున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో ఆమెకు వచ్చిన ఫ్లాపులు ఈ కోలీవుడ్ బిగ్ బ్రేక్ తో మరచిపోవచ్చని ఆశపడుతున్నారు. శ్రీలీల ఈ భారీ తమిళ ప్రాజెక్ట్ లో ఎలాంటి ఫలితం సాధిస్తుందో చూడాలి.

# భూగర్భ జలవనరులను కాపాడుకోవాలి




**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** భూగర్భ జలవనరులను కాపాడుకోవాలి, జీవ వైవిధ్య ప్రణాళికలో భాగస్వాములవ్వండి అని జాతీయ జల శక్తి మిషన్ జలవనరుల విశ్రాంత శాస్త్రవేత్త కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం సింహాచలం గోశాలలో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం దృష్టిలోనికి తీసుకుని ఎకోవైజాగ్ కార్యక్రమాన్ని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 22 అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ సమస్త జీవరాశినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళిదె అని గుర్తించాలన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం 2024 ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. బెంగుళూరులో వలె ఏ నగరంలో కూడా భూగర్భ జలాలు అడుగంటకుండా ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేయాలని కోరారు. నగరవాసులంతా, పచ్చని చెట్లు నాటి పెంచడం, భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చెయ్యాలన్నారు.

సింహాచలం దేవస్థానం ఇంజినీర్ డి. రామరాజు (హరి) మాట్లాడుతూ 100 ఎకరాల్లో జీవవైవిధ్య పరిరక్షణ కోసం విభిన్నమైన చెట్లు తో ఒక సామాజిక వనం పెంచుతున్నామన్నారు. ప్రకృతి ఆధారిత పంటలు పండించుతున్నామన్నారు. పశుపక్ష్యాదులు కోసం ఎక్కడికక్కడ నీటి సౌకర్యం కల్పించామని వివరించారు. సిబ్బందికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు.

ప్రకృతి ఆధారిత రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ మాట్లాడుతూ ఎకో వైజాగ్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని, ప్రకృతి ఆధారిత పంటలు, మిద్దె తోటలు పెంచి ఆరోగ్యంగా జీవించండి అని కోరారు. జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళిదె అని అన్నారు. జీవవైవిధ్యం కోల్పోవడం వల్ల మన ఆరోగ్యంతో సహా అన్నింటికీ నష్టం కలుగుతుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీంఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణకుమారి తదితరులు మాట్లాడారు.

# డైట్ లో "లై ఫై" టెక్నాలజీ ఆవిష్కరించిన విద్యార్థినులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో ఘనంగా టెలి కమ్యూనికేషన్స్ డే సందర్భంగా నూతన టెక్నాలజీ (లై ఫై) పై ప్రాజెక్టు తయారు చేసిన డైట్ కళాశాల విద్యార్థినులు. లై ఫై టెక్నాలజీ ద్వారా మనం ఇచ్చిన సిగ్నల్ లైట్ ద్వారా ట్రాన్సఫర్ అయి దానికి అమర్చిన సెన్సార్ ద్వారా సిగ్నల్ రిసీవ్ చేసుకుంటుందని విద్యార్థినులు తెలిపారు ఈ పరికరం సహాయంతో వాహనముల వేగం ను అంచనా వేసి డిస్ప్లే చేస్తుంది.అలాగే ఉష్ణోగ్రత ను కూడా రిసీవ్ చేసుకుని డిస్ప్లే చేస్తుంది అని విద్యార్థినులు చల్లా లక్ష్మి ఐశ్వర్య . పి.ఉమ సుప్రజ- తెలిపారు.ఈ పరికరం తయారు చేయడానికి కావలసిన పరికరాలు.

ఆర్డినో బోర్డ్-. ఎల్. సి. డి డిస్ప్లే . లైట్- సెన్సార్. మైక్రోఫోన్. స్పీకర్వాడినట్లు విద్యార్థినులు తెలిపారు. ఈ పరికరం తయారు చేయడానికి సుమారు 2000 రూపాయలు ఖర్చు చేసినట్లు విద్యార్థినులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ. సి. ఈ విభాగాధిపతి డాక్టర్ పి. పూర్ణ ప్రియ, షేక్ షబీన, ఎన్.విద్య, కె.పద్మ పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని కమ్యూనికేషన్ డే రోజు ఈ ఆవిష్కరణ చాలా బావుందని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు,డీన్ అకాడమిక్ డాక్టర్ కె.పార్వతి విద్యార్థులను ప్రశంసించారు. ఎప్పుడు సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్ట్ చేసే ప్రాజెక్ట్ ఇంజనీర్ బి.శేషగిరి రావు ను అభినందించారు.

# బురుజుపేట కనకమహాలక్ష్మి అమ్మవారికి క్షీరాభిషేకం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి శుక్రవారం శ్రీ అమ్మవారికి నిర్వహించబడు క్షీరాభిషేకం సేవలో భాగంగా శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ పూజలో 12 మంది ఉభయదాతలు పాల్గొన్నారు.

ఈ ప్రత్యేక పూజ ప్రతీ శుక్రవారం నిర్వహించబడును పూజ రుసుము రూ. 500/-లు చెల్లించిన యెడల ఈ పూజకు దంపతులను లేక ఇద్దరిని అనుమతించబడును.



పై ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం.060810011006691, మరియు అన్నదానం విరాళములు కొరకు , అకౌంట్ నెం.060810011050085, ఐఎఫ్ఎస్‌సి కోడ్ UBIN0806081లో చెల్లించవచ్చును. మరియు ఇతర వివరములకు 0891 2566514, 8985515989 నెంబర్లలో సంప్రదించవచ్చును. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు. ఈ క్రింద వాట్సాప్ నెంబర్లు: 8985515989 మరియు మెయిల్ ID endow-eokanaka@gov.in ద్వారా పంపవచ్చును. లేదా aptemples.ap.gov.in వెబ్ సైట్ నందు బుక్ చేసుకొనగలరు.

# రవాణా సమస్యను పరిష్కరించేందుకు వాటాదారులకు కృతజ్ఞతలు





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ఉక్కు పరిశ్రమలో కీలకమైన సంస్థ అయిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్), విశాఖ ఉక్కు కర్మాగారం ఎం/ఎస్ అదానీ గంగవరం పోర్టు కార్మికుల ఆందోళన కారణంగా 12 ఏప్రిల్ 2024న అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ (ఏజీపీఎల్) వద్ద కార్యకలాపాలు నిలిచిపోవడం వలన అత్యంత సవాళ్లను ఎదుర్కొంది.

ఈ అంతరాయం వల్ల విశాఖ ఉక్కు కర్మాగారం యొక్క ఉత్పత్తి ప్రక్రియలకు కీలకమైన అవసరమైన ముడి పదార్థాలు, కోకింగ్ బొగ్గు మరియు సున్నపురాయిని(లైం స్టోన్ ) సేకరించే ఆర్ఐఎన్ఎల్ సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేసింది.

ఈ సవాళ్ల నేపథ్యంలో, అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ నుండి ఆర్ఐఎన్ఎల్‌కి అవసరమైన ముడిసరుకు రవాణా సంక్షోభాన్ని పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించిన వాటాదారులందరికీ , వారి సమిష్టి కృషికి ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అతుల్ భట్ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

స్టేక్ హెూల్డర్స్ అందరి సమిష్టి కృషి ఆర్ఐఎన్ఎల్ కార్యకలాపాల కొనసాగింపును నిర్ధారించడంలో మరియు ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ఆర్ఐఎన్ఎల్ యొక్క సీఎండీ శ్రీ అతుల్ భట్ తన సందేశంలో, జిల్లా పరిపాలన విభాగం (డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్), విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ చుట్టూ నివసిస్తున్న సోదరులు మరియు సోదరీమణులకు, ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులు, అన్ని ట్రేడ్ యూనియన్ సభ్యులు, స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ (ఎస్ఈఏ), ప్రజాప్రతినిధులు, నివాసితులతో సహా కాంట్రాక్ట్ కార్మికులు, ఇతర వాటాదారులకు మరియు నిర్వాసితులైన వ్యక్తులు ఈ తీవ్రమైన ముడిసరుకు సంక్షోభాన్ని తక్షణమే పరిష్కరించడంలో ఆర్ఐఎన్ఎల్‌తో కలిసి పని చేయడంలో సకాలంలో జోక్యం చేసుకున్నందుకు అతుల్ భట్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

"ఈ క్లిష్టమైన విషయంలో కస్టమర్‌లు మరియు విక్రేతలతో (వెండర్స్ )సహా అన్ని వాటాదారుల (స్టేక్ హెూల్డర్స్) నుండి లభించిన నిరంతర మద్దతు ఆర్ఐఎన్ఎల్ యొక్క నిరంతరాయ మరియు సురక్షితమైన కార్యకలాపాలను నిర్ధారించడానికి ఎంతో ముఖ్యమైనది అని మరియు ఆర్ఐఎన్ఎల్ యొక్క విలువైన ఆస్తులు, ఉద్యోగాలు మరియు ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని కొనసాగించడంలో ఎంతగానో సహాయపడుతుంది" అని అతుల్ భట్ చెప్పారు.

ఈ సందర్భంగా గౌరవనీయులైన భారత ప్రభుత్వ కేంద్ర ఉక్కు శాఖా మంత్రివర్యులకు, ఉక్కు మంత్రిత్వ శాఖ అధికారులకు, సెయిల్ యాజమాన్యానికి ఈ సంక్షోభాన్ని అధిగమించడానికి వారి నిరంతర మద్దతు మరియు మార్గదర్శకత్వం అందించినందుకు అతుల్ భట్ తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

'ఆర్ఐఎన్ఎల్‌కు కావలసిన తక్షణ లాజిస్టిక్ కి సంబంధించిన మద్దతు ఇచ్చినందుకు రైల్వేస్ & విపిఎ (విశాఖపట్నం పోర్ట్ అథారిటీ) కు అలాగే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు నిరంతరం విద్యుత్ సరఫరాను నిర్ధారించడంలో ప్రత్యేక సహాయం అందించినందుకు ఏపీఈపీడీసీఎల్ (ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్) వారికి ప్రఘాఢ కృతజ్ఞతలు తెలుపుతోంది " అని అతుల్ భట్ అన్నారు.

ఆర్ఐఎన్ఎల్ యొక్క తీవ్రమైన ముడిసరుకు సంక్షోభాన్ని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ ఛానెల్‌ల ద్వారా స్థానిక స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు హైలైట్ చేసినందుకు యావత్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియాకు ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అతుల్ భట్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

"మేము ఎదుర్కొంటున్న సవాళ్లు చాలా ముఖ్యమైనవని మాకు తెలుసు, అయితే మేము సమిష్టిగా కలిసి, వాటిని అధిగమించి, ఆర్ఐఎన్ఎల్‌ని తిరిగి వృద్ధి పథంలోకి నడిపించగలమని మేము గట్టిగా నమ్ముతున్నాము.అంకిత భావం మరియు నిబద్ధతతో ఎలాంటి అడ్డంకినైనా అధిగమించవచ్చని ఆర్ఐఎన్ఎల్ యావత్ సిబ్బంది మరోసారి ప్రపంచానికి నిరూపించిందిలి అని లిఈ సమయంలో మీ మద్దతు చాలా అమూల్యమైనది అని యావత్ విశాఖ ఉక్కు కర్మాగారం సిబ్బందిని అందరినీ అతుల్ భట్ కొనియాడుతూ సంపన్నమైన, ఉజ్వల భవిష్యత్తు వైపు కలిసి ప్రయాణాన్ని కొనసాగించడానికి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలను కోరుతున్నామని అని శ్రీ అతుల్ భట్ అభ్యర్థించారు.

"ఇప్పుడు, మా దృష్టి ముడిసరుకు లభ్యత ఆధారంగా దశలవారీగా విశాఖ ఉక్కు కర్మాగారం లో ఉత్పత్తిని పెంచడం మరియు ఈ ముడిసరుకు సంక్షోభం కారణంగా గత ఒక నెలలో జరిగిన నష్టాన్ని తగ్గించడానికి మా వంతు కృషి చేయడం మా ప్రధాన ద్రుష్టి అని ", అతుల్ భట్, సీఎండీ ఆర్ఐఎన్ఎల్ చెప్పారు.

Authorised
System Solution Provider for
VOLTAS
A TATA Enterprise
Md. Ibrahim Khaleel
M: 094402 11943
9 Planet Solutions
HVAC - VRF PROJECTS SALES & SERVICES
Our Services that will make you cool
Head Office
Plot No.P-58, Flat No.101, Taj Residency
Ashok Vihar Colony, Upparpally,
Hyderabad-500030, Telangana State,
E: 9planetsolutions2009@gmail.com
Branch Office
#13-2-18/4,Anthony Nagar,
Beside St.Anthony's High School,
Maharanipeta,Visakhapatnam-530002
Andhra Pradesh.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 94937 77390, 7382585777. Arilova : 90149 11305 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676